



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 74 | ది.17-5-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## లిక్కర్ స్కాం లో మరో ఇద్దరు అరెస్ట్

**అమరావతి,మే 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాంలో అరెస్ట్‌లు కొనసాగుతోన్నాయి. తాజాగా ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని సిట్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరిద్దరిని అరెస్ట్ చేసినట్లు సిట్ అధికారులు అధికారింగా ప్రకటించారు. వరుసగా మూడు రోజుల పాటు వీరిని సిట్ అధికారులు విచారించి... అనంతరం అరెస్ట్ చేశారు. మరోవైపు మందస్తు బెయిల్ కోసం వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. వీరి పిటిషను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో.. వీరి అరెస్ట్ కు మార్గం సుగమమైంది.

# ధర తగ్గకూడదు... కొనుగోళ్లు ఆగకూడదు...

- రైతుల వద్ద మిగిలిన పొగాకును కంపెనీలు కొనాల్సిందే
- క్వింటాల్‌కు రూ.12,500 ధర చెల్లించాలి
- ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఉపేక్షించం, చర్యలకు వెనకాడం
- ఇకపై రైతులతో బైబ్యాక్ పాలసీ ఒప్పందం చేసుకోవాలి
- అధికారులు, ట్రేడర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- కిలోకు రూ.500 ధర తగ్గకుండా కోకో గింజల కొనుగోళ్లు
- కోకో కొనుగోళ్లకు త్వరలో ఆయిల్‌పామ్ తరహా విధానం
- తక్కువ ధరతో నష్టపోయిన మిర్చి రైతుల జాబితా రూపొందించండి
- సన్నరకాలు పండించేలా వరి రైతుల్ని ప్రోత్సహించండి
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమీక్షలో స్పష్టం చేసిన సీఎం



**అమరావతి,మే 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పొగాకు పండించిన రైతులు ఎట్టిపరిస్థితుల్లో నష్టపోకూడదని... పొగాకు రేటు తగ్గకుండా వెంటనే గిట్టుబాటు ధరకు ట్రేడర్లు కొనుగోలు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోళ్లను ఆపకూడదని, రైతుల దగ్గర ప్రస్తుతం ఉన్న పంట కొనుగోళ్లను వెంటనే జరపాలని స్పష్టం చేశారు. తాను రైతులు, పరిశ్రమలు-సంస్థల యజమానులు ఇద్దరితోనూ స్నేహపూర్వకంగా ఉంటానని, అలా అని రైతులకు అన్యాయం జరిగితే మాత్రం సహించేది లేదని చెప్పారు. ఈ విషయాన్ని ట్రేడర్లు దృష్టిలో పెట్టుకోవాలని, ప్రస్తుతం తలెత్తిన సంక్షోభాన్ని నివారించకుంటే ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడనని ముఖ్యమంత్రి కొనుగోలుదారులను హెచ్చరించారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం ముఖ్యమంత్రి పొగాకు, కోకో, మిర్చి, ధాన్యం కొనుగోళ్లు-గిట్టుబాటు ధరలపై అధికారులు, ట్రేడర్లతో సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రధానంగా పొగాకు ధర పతనం కావడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూసి... రైతుల్లో అధికారులు నమ్మకం నింపాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకుండా చూడాలని స్పష్టం చేశారు.

**20 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు లక్ష్యం :** HD బర్లే పొగాకును నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ.12,500కు కంపెనీలు కొనుగోలు చేయాలి. GPI, ITC కంపెనీలు తక్షణమే 20 మిలియన్ కిలోల కొనుగోళ్లను ప్రారంభించాలి. కంట్రోల్ రూమ్, వాట్సాప్ గ్రూప్ ద్వారా రోజువారీగా కొనుగోళ్లను పర్యవేక్షించాలి. వ్యవసాయ శాఖ ప్రతి రెండు రోజులకు ఒకసారి కొనుగోలు వివరాలను నివేదించాలి. వచ్చే సాగు సీజన్‌లో అంతర్జాతీయ డిమాండ్, ధరల ఆధారంగా HD బర్లే సాగు విస్తీర్ణాన్ని నియంత్రించేలా, ఈరకం సాగు వైపు మళ్లకుండా రైతుల్లో అవగాహన పెంచేందుకు 2025 జూన్ నుంచి సమావేశాలు నిర్వహించాలి.' అని ముఖ్యమంత్రి స్పష్టంగా పేర్కొన్నారు.

**పొగాకు నిల్వలు ఎక్కడా మిగలకూడదు :** రైతుల ఇళ్లల్లోనూ, పొలాల్లోనూ ఎక్కడా పొగాకు నిల్వలు కొనుగోళ్లు జరగకుండా మిగిలిపోకూడదని.... తక్షణం కంపెనీలు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి అవసరమైతే గోడౌన్లలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కొనుగోళ్లు ఏస్థాయిలో జరుపుతున్నారు, ఎంతమేర ధర చెల్లిస్తున్నారు... అనే నివేదిక సోమవారం కల్లా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల్లో అసంతృప్తి రావడానికి వీల్లేదని, వారు నష్టపోకూడదని స్పష్టం చేశారు.

**అనూహ్యంగా పెరిగిన పొగాకు దిగుబడి :** ఎఫ్‌సీవీ, వైట్ బర్లీ, హెచ్డీ బర్లీ.. ఈ 3 రకాల పొగాకు కలిపి 2024-25 కాలంలో రాష్ట్రంలో 1,90,456 హెక్టార్లలో సాగు చేశారని... 450 మిలియన్ కేజీల దిగుబడి వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది అత్యధిక పంట దిగుబడి అని, మిగిలిన పంటల నుంచి పొగాకు సాగు వైపు రైతులు మొగ్గు చూపించడంతో... అనూహ్యంగా ఉత్పత్తి రెట్టింపై సమస్య ఉత్పన్నం అయ్యిందన్నారు.

**అధిక ధరలు చూపి మాయాజాలం :** పొగాకు ధర పతనం కాకుండా చర్యలు తీసుకోవడంలో పొగాకు బోర్డు విఫలమైందని... జీపీఐ, ఐటీసీ వంటి ట్రేడర్లతో సరైన సమన్వయం లేదని ముఖ్యమంత్రి అన్నారు. అత్యధిక ధరలు ఆశ చూపించి రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, తీరా పంట చేతికి వచ్చేసరికి అమాంతం ధరలు తగ్గించడం సరికాదన్నారు. కనీస మద్దతు ధర కల్పించకుండా సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని కంపెనీల తీరును ముఖ్యమంత్రి తప్పుబట్టారు.

**బై బ్యాక్ పాలసీ ఉంటేనే పొగాకు సాగు :** ప్రస్తుతం నెలకొన్న సమస్యను అధిగమించాలంటే బైబ్యాక్ పాలసీ ఉత్తమమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇకపై కంపెనీలతో రైతులు బైబ్యాక్ ఒప్పందం చేసుకోవాలని సూచించారు. బైబ్యాక్ విధానం అమలు, కొనుగోళ్లు జరిగేలా పొగాకు బోర్డు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ డిమాండ్, సప్లయ్‌కు అనుగుణంగా ధర నిర్ణయించి రైతులకు లాభాలు వచ్చేలా చేయాలన్నారు. గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఇబ్బంది పెడితే రైతులు పూర్తిగా పొగాకు పండించడం మానేస్తారని, అప్పుడు కంపెనీలన్నీ మూతపడే పరిస్థితి తలెత్తుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. అలాగే క్రాప్ రీషెడ్యూల్ చేయాలని, దీనికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. పొగాకు నుంచి ఇతర వాణిజ్య పంటల సాగు వైపు రైతులు మళ్లేలా అవగాహన కల్పించాలన్నారు. పంట మార్పిడి ద్వారానే రైతులు నష్టపోకుండా ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు.

# తిరంగా యాత్ర ర్యాలీకి పోటెత్తిన ప్రజలు

- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన యాత్ర
- బెంజ్ సర్కిల్ వరకు సాగిన యాత్ర
- యువత, మాజీ సైనికులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు
- ప్రజలు సంఘీభావం గా దేశాభిమానం చాటుతూ తిరంగా యాత్రలో పాల్గొనడంతో కిక్కిరిసిన బందర్ రోడ్డు





**విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :** పహల్గాం లో ఉగ్రదాడులకు ప్రతిగా దేశ ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, శత్రుదేశం తోక ముడవడంతో మన సత్తా ప్రపంచానికి చాటి చెప్పడంతో దేశ ప్రజలు చేపట్టిన దేశవ్యాప్త తిరంగ యాత్ర కు మద్దతుగా శుక్రవారం తిరంగా యాత్ర ర్యాలీని విజయవాడ నడిబొడ్డున బందర్ రోడ్ లో నిర్వహించారు. ఈ తిరంగా యాత్రకు ప్రజలు, యువత, మాజీ సైనికులు, విద్యార్థులు చేతుల్లో జాతీయ జండాలను చేపట్టి పెద్ద సంఖ్యలో హాజరుకావడం వారిలోని దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. తిరంగా యాత్ర ర్యాలీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ జాతీయ నాయకురాలు పురందేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతినుద్దేశించి ప్రసంగించారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగా యాత్ర ప్రారంభమైంది. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్, వివంతా హోటల్ ల మీదుగా బెంజ్ సర్కిల్ కు చేరుకుంది. తిరంగా యాత్రకు మద్దతుగా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు జాతీయ జండాలు చేతబూని ముందుండి ర్యాలీని నడిపించారు. తిరంగా యాత్ర ర్యాలీకి వేల సంఖ్యలో ప్రజలు హాజరై శత్రుదేశం దుచ్చర్యలపై మన దేశం ప్రతికారం తీర్చుకోవడంపై ప్రత్యక్షంగా మద్దతు తెలిపారు. మన దేశం ఒకరి జోలికి వెళ్లదు.. ఎవరైనా మన దేశం జోలికి వస్తే చావుదెబ్బ కొడతామని ప్రపంచానికి చాటినట్లయిందని యువత తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ర్యాలీ లో భారత మాతకు జై అంటూ నినాదాలు మిన్నంటాయి. బెంజ్ సర్కిల్ లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురందేశ్వరీలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ అనే సైనికుడు దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ముందుగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై దేశ సౌభ్రాతృత్వాన్ని, సార్వభౌమత్వం చాటి చెప్పే విధంగా దేశభక్తీ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు వీక్షకులను ఉర్రూతలూగించాయి.

# రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే

- మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్
- రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాల నిర్వహణ
- నెలరోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్
- విశాఖలో లక్షల మందితో ప్రధాని యోగాసనాలు
- ఆర్‌కె బీచ్ నుంచి సముద్ర తీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహణ
- యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి
- జూన్ 21 విశాఖలో ప్రధాని పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమ నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి,మే 16 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే ను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈసారి విశాఖలో పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. దీంతో ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గ్రాండ్ సక్సెస్ చేసే అంశంపై ఫోకస్ పెట్టిన సీఎం...కార్యచరణపై క్యాంప్ ఆఫీస్‌లో అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. 'జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర-2025' థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లలు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలి. మనం నిర్వహించే యోగా డే విస్తృత ప్రాచుర్యం కల్పించడానికి ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలి. ఎపిలో జరిగే యోగా డే గత 10 ఏళ్ల కార్యక్రమాలను తిరగరాసేలా ఉండాలి" అని సిఎం చంద్రబాబు సూచించారు.

**లక్షల మందితో కార్యక్రమం..** ఆర్‌కె బీచ్‌లో ప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాలు, నిర్వహణపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో పెట్టుబడులు: మంత్రి లోకేశ్

**అమరావతి,మే 16 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీకి వివిధ సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టడానికి సీఎం చంద్రబాబు బ్రాండే దోహపడి ఒదన్నారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు శుక్రవారం నాడు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22 వేల కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు.

# దేశ భద్రతే లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం



**శ్రీహరి కోట,మే 16 (వార్తాప్రభ) :** ఈ ఏడాది జనవరిలో 100 వ రాకెట్ ప్రయోగాల మైలురాయిని అందుకున్న ఇస్రో తరువాత రాకెట్ లాంచ్ కు సిద్ధమవుతుంది ఈనెల 18 ఆదివారం శ్రీహరికోటలోని షార్ నుంచి సీఎస్ఎల్ వీ సీ 61ను ప్రయోగించునుండగా.... ఇది ఇస్రోకు 101వ రాకెట్ ప్రయోగం కానుంది. దీని ద్వారా భూ పరిశోధన ఉపగ్రహం రీశాట్ 18 ను కక్ష్యలోకి ప్రవేశ పెట్టనున్నా రు. శనివారం ఉదయం 7:59 గంటలకు ఈ మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభం కానుంది.. నిరంతరంగా 22 గంటల పాటు కొనసాగిన తర్వాత ఆదివారం ఉదయం 5:59 గంటలకు రాకెట్ నింగులోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఇస్రో ఛైర్మన్ నారాయణన్ గురువారం సాయంత్రమే షార్ కు చేరుకున్నారు. ఈ సారి నింగిలోకి ఎన్వీఎస్ 02 శాటిలైట్ వెళ్లనుంది. ఇది నావిక్ రెండో సిరీస్‌కి సంబంధించినది. ఇది ఇచ్చే సమాచారం.. మ్యాప్‌లకు బాగా ఉపయోగపడు తుంది. భూమి, ఆకాశం, నీటిపై ప్రయాణాలకు ఈ శాటిలైట్ దారి చూపిస్తుంది. ఇది మొత్తం 2,250 కేజీల బరువు ఉన్న శాటిలైట్. ఇది భూ కక్ష్యా మార్గంలోకి వెళ్లాక.. జీపీఎస్ సేవల్ని అందిస్తుంది.

# ధరణి వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు

- భూ భారతి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం
- పట్టాదారు పాసు పుస్తకంలో భూకమతాల మ్యాపుల ముద్రణ
- నిర్మల్ , ఆసిఫాబాద్ జిల్లాల భూభారతి సదస్సుల్లో
- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ / నిర్మల్ / ఆసిఫాబాద్,మే 16 (వార్తాప్రభ) :** ధరణి పోర్టల్ వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల తొందరపాటు వల్ల వారి ప్రమేయం లేకుండానే రైతులు శిక్షను అనుభవించారని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు నిర్మల్ ఆసిఫాబాద్ జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ సీతక్క తో కలిసి భూభారతి అవగాహన సదస్సుల్లో మంత్రి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో భాగంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. భూభారతి నాలుగు పైలట్ మండలాల్లో 13వేల దరఖాస్తులు వచ్చాయని వీలైనంతవరకూ ఈనెల 30వ తేదీలోగా పరిష్కరించవలసిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. తహసిల్దార్, ఆర్డిఓ, అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ, ఆపై ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థను ఈ చట్టం అనుసరించి రూపొందించినట్లు తెలిపారు. ప్రజలకు రెవెన్యూశాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. భూభారతి కార్యక్రమం ద్వారా భూ సంబంధిత సమస్యల పరిష్కారం వేగవంతంగా జరగడమే కాకుండా, రైతులకు నమ్మకమైన భూ సమాచారం అందుతోందని మంత్రి తెలిపారు. వాస్తవిక డేటాతో భూ పత్రాలను సమర్పించడం వల్ల భవిష్యత్తులో హక్కులపై ఆందోళనలు తలెత్తవని స్పష్టం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా భూ సమస్యలను అ పరిష్కృతంగా ఉంచుతే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. భూ యజమానుల భూ కమతాలకు మ్యాపులను పట్టాదారు పాసుపుస్తకంలో ముద్రించి ఇస్తామని తెలిపారు. ఆరువేల మంది లైసెన్సు కలిగి ఉన్న సర్వేయర్లను అధికారికంగా నియమిస్తున్నామని చెప్పారు. దీంతో భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. అలాగే త్వరలోనే గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని అన్నారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరికి భూ భారతి చట్టం ద్వారా రక్షణ ఏర్పడుతుందని అన్నారు. పట్టా లేని భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశాల్లో సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లపై ఆందోళన వద్దు..** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని అన్నారు. తొలి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవద్దని అన్నారు. మొదటి విడతగా ప్రతీ నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, మరో నాలుగు విడతల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని మంత్రి పొంగులేటి అన్నారు.



గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసి "న్యాయవాదుల రక్షణ చట్టం" సత్వర అమలు కోసం వినతి పత్రం అందించిన బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.కె.భాష, ప్రధాన కార్యదర్శి కె.వి. రంగా రావు, కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ తదితర నాయకులు

-విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :

# దివ్యాంగులకు గుర్తింపు కార్డులు

- మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ తో సదరం స్లాట్ బుకింగ్
- స్లాట్ బుకింగ్ రోజు నుంచి నెల రోజుల్లో సదరం సర్టిఫికెట్లు
- సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై అధికారులతో మంత్రి డోలా సమీక్ష



**అమరావతి,మే 16 (వార్తాప్రభ) :** దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు అమరావతి వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబందిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, పీఎంజేవై వందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.... గ్రామ

- 8లో

## ఘనంగా దయార్గూడ నల్ల పోచమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు.





**కూకట్ పల్లి మే 16 (వార్తప్రభ):** కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దయార్ గూడ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ 17'వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్యదర్శనమును గావించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి వార్షికోత్సవంలో పాల్గొన్నందుకు ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనాము ప్రసాదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**కూకట్ పల్లి, మే 16(వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గంలో పరిధిలోని మూసాపేట్ యాదవబస్తి వాస్తవ్యులు మద్దూరి మల్లేశ్ యాదవ్,పెంటమ్మ దంపతుల కొడుకు ప్రవీణ్ యాదవ్ కోడలు మనీషాల వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు శుక్రవారం కూకట్ పల్లీ ఎన్.ఆర్.సి గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...





**కూకట్ పల్లి ,మే 16(వార్తాప్రభ):** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ కు చెందిన గడ్డపారా విష్ణు సాగర్ తండ్రి జి. వెంకటయ్యకు ఎల్ .ఓ సి ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలు,అల్లాపూర్ కు చెందిన ఫయాజ్ షేక్ తండ్రి మొయినుద్దీన్ షేక్ కు ఎల్ .ఓ సి ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. అలాగే కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన 10 మందికి సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన నాలుగు లక్షల 37 వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే కృష్ణారావు లబ్ధిదారులకు అందజేశారు.

## భువనగిరి మోత్కూర్ రహదారిపై రైతుల రాస్తారోకో ధర్నా

**యాదాద్రి మే 16(వార్తాప్రభ):** ఆత్మకూరు ఎం మండలం లింగరాజు పల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ మరియు బిజెపి మండల నాయకులు సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూప్రపంచ సుందరీమణుల అందాల పోటీలు నిర్వహించి మన తెలంగాణ ఆడపడుచులతో వారి కాళ్లు కడిగించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు తుడిచే సమయం దొరకడం లేదుఅందాల భామల పోటీలు కావాలా? అన్నదాతలు కావాలా?అని ఈ సందర్భంగా ధ్వజమెత్తారుఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులకు సాగునీరు ఇవ్వడానికి చేతకాదు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి చాతకాదు ఈ చేతకాని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలనివెంటనే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు

# జూలై-9 న జరిగే దేశవ్యాపిత సమ్మెకు మద్దతు ప్రకటించిన ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి

***మే, నెలలో 20 న జరగాల్సిన సమ్మె అనివార్యంగా జులై, 9న చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు, ఇచ్చిన పిలుపును స్వాగతిస్తున్నది,***



**జవహర్ నగర్, మే,16:(వార్తా ప్రభ)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు జూలై-9, 2025 న చేపట్టిన దేశవ్యాపిత సమ్మెకు భారత కార్మిక సంఘాల సమాఖ్యా (ఐ.ఎఫ్.టి.యు- (ఇఫ్టూ)) తన సంపూర్ణ మద్దతును, సంఘీభావాన్ని ప్రకటిస్తున్నదని ఆసంస్థ జాతీయ కన్వీనర్ షేక్ షావలి తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే సమ్మె విజయవంతం కోసం జాతీయ కార్మిక సంఘాలతోపాటు, ఆయా రాష్ట్రాల ప్రాంతీయ సంఘటిత, అసంఘటిత, బహుజన ఉద్యోగ,కార్మిక సంఘాలు తీవ్రంగా కృషి చేశాయని అన్నారు. ఈనెల 20 న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగస్తులు, ఇతర శ్రామిక ప్రజలు, బుద్ధిజీవులు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగానే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వివిధ పోరాటాల రూపంలో మే-5, 2025 నుండి 15 వరకు విస్తృతంగా ప్రచార కార్యమాలు చేపట్టిన విషయం అందరికి తెలిసిన విషయమేనని అన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర రంగాల సమాఖ్యాలు, సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె అనివార్యంగా ఈ సమ్మెను సమ్మె ను జూలై-9 కి వాయిదా వేయడాన్ని తమ సంస్థ స్వాగతిస్తుందని వెల్లడించారు. తిరిగి కార్మిక వర్గం మరింత సంఘటితంగా తమ సమస్యల పరిష్కారం కొరకు జూలై-9 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఈసందర్భంగా గుర్తుచేశారు. గత 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం అని చెప్పుకొంటున్న దళారీ దోపిడి పాలవర్గాలకు భారత రాజ్యాంగం ఒక జపమాలగా మారిందని మండిపడ్డారు. చట్టబద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు రాజ్యాంగ బద్దంగా ప్రజల అవసరాలు, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. 1991 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో అమలుచేసిన నూతన ఆర్థిక, పారిశ్రామిక, ప్రపంచీకరణ, ప్రవేటీకరణ విధానాలు దేశాన్ని, దేశ ప్రజలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని తెలియజేశారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపి ప్రభుత్వం అవేవిధానాలను దూకుడుగా అమలు చేస్తూనే కాషాయికరణతో దేశ ప్రజల మధ్య విచ్చిన్న రాజకీయాలకు పాల్పడిందని అన్నారు. తద్వారా దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి, ఆర్థిక, రాజకీయ సంక్షోభానికి కారణం అయ్యిందని, నేడు దేశ ప్రజలు అప్పులు, ఆత్మహత్యలు, అర్ధాకలి, పస్తులతో తల్లడిల్లుతున్నారని అన్నారు. సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసం, పౌర ప్రజాస్వామిక హక్కులతో పాటు పోరాడి సాదించుకున్న అనేక కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాది చట్టాలను కాలరాచారని ఆరోపించారు. నిరుద్యోగం, దారిద్ర్యం, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడిపోతున్నారని గుర్తుచేశారు. వ్యవసాయ, కార్మక వ్యతిరేక చట్టాల వలన నేడు అన్నిరంగాలు ఎన్నడులేని విధంగా తీవ్ర సంక్షోభానికి గురైయ్యాయని, వీటి నుండి ప్రజల దృష్టిని మళ్ళించెందుకు మెజారిటీ హిందుత్వవాద మతతత్వ రాజకీయ విధానాలతో అభివృద్ధి అంటే రామనామ జపమే అనే ధోరణిని పెంచి, ఇతర మైనారిటీలపై విద్వేషపూరితమైన ఘర్షణలు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు ఉసిగొల్పడమేగాక పహల్గాం దాడికి ప్రతికారంగా పాకిస్థాన్ పై యుద్ధాన్ని ప్రకటించడం సరైన చర్య కాదని, శాంతి పరమైన దౌత్య చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఎందరో మేదావులు, బుద్దిజీవులు సూచిస్తున్నప్పటికి, వాటిని పట్టించుకోకుండా రెండు దేశాల ప్రజల మధ్య ఉద్రిక్తలకు కారణం అయ్యి, అమెరికా చెప్పిన వెంటనే కాల్పుల విరమణ ప్రకటించడం లాంటి చర్యలు భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలకే మాయని మచ్చగా అభివర్ణించారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం అమెరికాతోపాటు ఇతర సామ్రాజ్యవాద ప్రయోజనాల దోపిడీకి అనుకూలంగా దేశాన్ని తాకట్టుపెట్టే అన్నిరకాల అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక చట్టాలను రద్దుచేసి, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని, అడవిని, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న ఆదివాసి ప్రజల జీవన మనుగడను దృష్టిలో పెట్టుకొని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపి, జాతీయ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్న ప్రజాస్వామిక, న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## జ్యోతిరావు పూలే కాలనీలో పది లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన.

***ముఖ్య అతిథులుగా పాల్గొన్న.. మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,***





**జవహర్ నగర్, మే,16:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జ్యోతిరావు పూలే కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులనుమాజీ డిప్యూటీ మేయర్ సహకారంతో కాలనీవాసుల సొంత నిధులతో 330 మీటర్ల విస్తరణలో దాదాపు పది లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ 5వ డివిజన్ లో గత కార్పొరేటర్ పదవి కాలంలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని శుక్రవారం రోజున మా సహకారంతో కాలనీవాసుల సొంత నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయటం జరిగిందని అన్నారు. అంతేకాకుండా భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, సహకారంతో సీసీ రోడ్ల పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, మాధవ్, సింగన్న బాలరాజు, చంద్రమౌళి, మహేశ్వరి, మల్లమ్మ, విజయ, సుధాకర్, రామకృష్ణ, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మి, కల్పన, మనమ్మ , పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యే అభివృద్ధి కి మూలం

## యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్





**ఫిర్జాదీగూడ:మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేడిపల్లిలో తెలంగాణ యాదవుల విద్యావంతుల వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఆరాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల జిల్లా యాదవ విద్యావంతుల వేదిక శిక్షణ తరగతుల కార్యక్రమంలో తెలంగాణ యాదవుల విద్యావంతుల వేదిక వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ యాదవ విద్యావంతుల వేదిక ముఖ్య ఉద్దేశం తెలంగాణ యాదవుల రాష్ట్ర జనాభా లో అక్షరాస్యత శాతం లో వెనుకబడటం వల్ల సామాజిక,ఆర్థిక, రాజకీయ ఇలా అన్ని రంగాల్లో యాదవుల వెనుకబడిపోయారని కావున ఈ రాష్ట్రంలో యాదవ విద్యా వంతులు యాదవులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చదువుకోలేని ప్రతి బిడ్డను చదువుకునేల, ప్రోత్సాహం ఇస్తూ, డ్రాప్ అవుట్ కాకుండా, ముఖ్యంగా యాదవులు ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లల వసతి గృహ నిర్మాణ కోసం రాష్ట్ర యాదవుల అంతా కలిసి 50 లక్షల పైగా స్వతహాగా ఇచ్చారు,అ డబ్బులతో హైదరాబాద్ మహానగరంలో మంచి చక్కటి వసతి గృహం కోసం 600 గజాల స్థల సేకరణ జరుగుతుంది తొందరలో యాదవ వసతి గృహం అందుబాటులో కి వస్తుందని చెప్పారు.జిల్లా కన్వీనర్ సైదులు యాదవ్మాట్లాడుతూ యాదవుల ఆర్థిక రాజకీయ రంగాల్లో రాణించాలంటే మొదట విద్యాలో రాణించాలని తెలియజేశారు, అలాగే తాను చేసే మైనారిటీ గురుకుల కళాశాల లో బి సి యాదవ్ విద్యార్థులు ఎక్కువ సీట్లు ఇచ్చేందుకు తోడ్పడతనని చదువు తోనే అన్ని రంగాల్లో తెలియపరచారు,ఈనాటి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్చుత మేడం, పాశం శశిరేఖ బుచ్చి యాదవ్ %జూఎ౩% మాజీ కార్పొరేటర్ , అయోధ్య యాదవ్ సురేష్ యాదవ్,కృష్ణయ్య యాదవ్ దేవేందర్ యాదవ్ ,పాశం సత్యం యాదవ్ ,సత్యనారాయణ యాదవ్ ,అక్షిత్ యాదవ్ మేడ్చల్ జిల్లా యాదవ సోదర, సోదరీమణులు అనేకంగా పాల్గొని ఈనాటి కార్యక్రమం విజయవంతం చేశారు.

## రజకుల విద్యుత్ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**యాదాద్రి మే 16(వార్తాప్రభ)** తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు భిక్షపతి రజక తెలంగాణలో రజకుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం కరెంట్ ద్వారా ఇస్త్రీ చేసుకోవడానికి, వాషింగ్ మెషీన్ ల కోసం ప్రతీ రజక కుటుంబానికి 250 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇచ్చారని కానీ రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు వాటి బాకీయిలను చెల్లించకుండా ఉచిత కరెంట్ పథకానికి ఇబ్బందులు తలెత్తే విధంగా చేస్తుందని తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు భిక్షపతి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల ప్రకాష్ రజక అన్నారు. వారి విలేకరులతో మాట్లాడుతూ వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకుల బకాయి విద్యుత్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రజకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రజక యువతకు ఉపాధి కల్పించేందుకుగాను లాండ్రీ ఏర్పాటుకు రూ. 5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు గ్యారెంటీ లేని రుణాలను అందజేయాలని కోరారు. రజక వృత్తిలో కూడా కార్పొరేట్ సంస్థలు దూరి రజక వృత్తి ని చిన్నాభిన్నం చేసే పరిస్థితి రాబోతుందని వారు వాపోయారు.

# హైదరాబాద్

## గొర్రెల కాపరులకు శిక్షణ కార్యక్రమం

***యాదవ్ అంటే నమ్మకం***



**పెద్దపల్లి, మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నియోజకవర్గ స్థాయి గొర్రెల పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక అమర్చంద్ కళ్యాణ్ మండపంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల గొర్రెల కాపరులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పశువర్ధక శాఖ ఐ కార్ డైరెక్టర్ బర్ బుద్దే తో కలిసి మాట్లాడుతూ... యాదవులు అంటే నమ్మకం అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. గొల్ల కురుమలు ఐక్యతగా ఉండి సంఘటితంగా ఉండాలన్నారు. యాదవుల ఉన్నతికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రస్థాయి పశువర్ధక శాఖ అధికారులు శాస్త్రవే త్తలు బసవరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి శంకర్ గొర్రెల కాపరులకు గొర్రెల పెంపకంలో ఆధునిక పద్ధతిలో పాటించవలసిన మెలుకోవలను వివరించారు. అనంతరం గొర్రెల కాపరులకు ఎమ్మెల్యే గొర్రెలకు మెడిసిన్ కిట్టు తో పాటు గొర్రెల కాప రులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్, సీఐ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పర్వతాలు యాదవ్ గంటరాములు యాదవ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు. అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు. గొర్రెల కాపర్లు పాల్గొన్నారు.

## ప్రయాణికుల రక్షణకే రైల్వే పోలీస్





**మల్కాజిగిరి : మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల జరిగిన రైల్వేఘటనల మేరకు మల్కాజ్ గిరి రైల్వే పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ప్రయాణీకులకు భద్రత, రక్షణ పై దయానంద్ నగర్ స్టేషన్ లో అవగాహనా కార్య క్రమం నిర్వహించారు. ఇందులో ఇన్స్పెక్టర్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంజీవ రావు, సబ్ ఇన్స్పెక్టర్ దీప్తి, ప్రయాణికుల సంఘం ప్రధాన కార్యదర్శి, జెడ్ ఆర్ యూ సి సి మెంబర్ నూర్ పాల్గొన్నారు. రైల్లో ప్రయాణించే మహిళలు బంగారు నగలు వేసుకుని కిటికీల పక్కన కూర్చోవద్దని, పరిచయం లేని వ్యక్తులనుండి ఎటువంటి తిను బండారాలు తీసుకోవద్దని, దొంగతనం, మహిళల పై వేధింపులు జరిగితే వెంటనే నంబర్139 ఫోన్ చేసి పోలీస్ లకు తెలియ చేయాలనీ కోరారు. రైల్వే టికెట్ లేకుండా ప్లాట్ ఫారం మీద కు రాకూడదని, ఫోన్ లో మాట్లాడుతూ ప్లాట్ ఫారం అంచుల మీదుగా తిరగరాదని, పోకిరీలు, తాగుబోతులు స్టేషన్ పరిసరాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇటీవలఫోన్ లో మాట్లాడుతూ ట్రాక్ మీద పడడం, వాకింగ్ చేస్తూ సొమ్మసిల్లి పడిపోవడంలాంటి సంఘటనలను గుర్తు చేశారు. దాదాపు 6.5 లక్షల రూపాయల విలువైన ఏ సి కోచ్ బాటరీ లను దొంగతనం చేసిన వారిని పట్టుకున్న మల్కాజ్ గిరి ఆర్ పి యఫ్ సిబ్బందిని అభినందిస్తూ నూర్, డి ఆర్ యూ సీ సీ మెంబర్ భరద్వాజ్ సంజీవ్ రావు ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నదీమ్ రాయ్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ్ నమస్కార్ "



**కుత్బుల్లాపూర్ మే 16 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ వినాయక్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నదీమ్ రాయ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ నమస్కార్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తమ కాలనీలో ప్రజలు వారి ఇళ్లల్లో ని చెత్తను కాలనీలో ఉన్న బహిరంగ ప్రదేశాలలో వేయకుండా స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్ ఆటోలో మాత్రమే వేసి కాలనీని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది, ఎస్ఎఫ్ఏ మహంకాళి, శివకుమార్, రామ్కి డబ్ల్యు ఎఫ్ ఏ మాధురి పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వరుస పరాజయాలు ఎదురవుతున్నా.. వీడని జగన్...!

వరుస పరాజయాలు ఎదురవుతున్నా.. వైసీపీ అధినేత జగన్ మాత్రం తన మౌనాన్ని వీడడం లేదు. ఎక్కడా పార్టీపై ఒక్క సమీక్ష కానీ.. ఒక్క దూకుడు చర్చకానీ. ఆయన చేపట్టడం లేదు. తాజాగా మడకశిర నగర పంచాయతీలో వైసీపీకి చెందిన చైర్మన్ మీద పెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది. మడకశిర నగర పంచాయతీ పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. 14 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ నరసింహరాజుకు మద్ధతుగా నిలిచారు.ఆర్డీఓ ఆనంద్ కుమార్ ప్రిసైడింగ్ అధికారిగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆరుగురు వైసీపీ కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానంలో కౌన్సిలర్లతో పాటు నరసింహరాజుకు స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు మద్దతు తెలిపారు. మొత్తం 15మంది మద్దతుతో మడకశిర నగర పంచాయతీపై పసుపు జెండా రెపరెపలాడింది. మడకశిర నగర పంచాయతీ టీడీపీ ఖాతాలో చేరింది.ఇక, చీరాల, కడపలు కూడా ఇప్పటికే టీడీపీ కూటమి వసమయ్యాయి. మరోవైపు.. మైదుకూరులోనూ మునిసిపల్ చైర్మన్ చంద్ర వైసీపీకి రాజీనామా చేశారు. కీలకమైన ఈ స్థానాలన్నీ.. ఇలా చేజారిపోవడం ఒక ఎత్తయితే.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి బలమైన నియోజకవర్గంగా ఉన్న మాచర్లలోనూ.. కిశోర్‌కుమార్ చైర్మన్ పదవి పోయింది. అనధికారికకంగా.. కౌన్సిల్ భేటీలు నిర్వహించారన్న వాదనతో ఆయనను పదవి నుంచి తప్పించారు. ఇవన్నీ వైసీపీకి క్షేత్రస్థాయిలో ఘోర పరాజయాలు.ఇలా.. వరుసగా రెండు రోజుల నుంచి ఇన్ని పరిణామాలు చోటు చేసుకుంటున్నా.. జగన్ మాత్రం పెదవి విప్పడం లేదు. బయటకు కూడా రావడం లేదు. ప్రస్తుతం ఆయన బెంగళూరులో ఉన్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇక, జకియాఖానుం కూడా పార్టీ మారిన విషయం తెలిసిందే. ఇలా.. ఉంటే పార్టీ పరిస్థితి ఏంటన్నది ప్రధాన చర్చ. అయినప్పటికీ.. జగన్ మాత్రం మౌనంగానే ఉంటున్నారు. ఎక్కడా నోరు విప్పడం లేదు. దీనిపై వైసీపీలో పెద్ద ఎత్తున చర్చ సాగుతుండడం గమనార్హం.

# ఇంద్రకీలాద్రి పై శుక్రవారం ప్రత్యేక పూజలు పోటెత్తిన భక్తులు







**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రి పై శ్రీ దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు.పవిత్ర ఇంద్రకీలాద్రి క్షేత్రంలో కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వరులకు, పరివార దేవతలకు శుక్రవారం విశేష నిత్య పూజలు వైభవంగా జరిగాయి. శుక్రవారం సందర్భంగా ఆది దంపతుల సన్నిధిలో వివిధ ఆర్జిత సేవల్లో భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు.లక్ష కుంకుమార్చన, శ్రీ చక్ర నవావరణార్చన, శాంతి కళ్యాణం,చండీ హోమం తదితర పూజల్లో విశేషరీతిలో భక్తులు పాల్గొన్నారు. కార్యనిర్వహణధికారి వి.కె.శీనానాయక్ దర్శనం టికెట్ స్కానింగ్ పాయింట్, టికెట్ కౌంటర్లను పరిశీలించారు. ప్రధాన ఆలయంలో భక్తుల రద్దీ క్రమబద్దీకరించి, అందరికి శ్రీ అమ్మవారి సత్వర దర్శనం అయ్యేలా అన్ని క్యూ లైన్లు త్వరగా నడిచేలా చర్యలు తీసుకున్నారు.వివిధ క్యూ మార్గాల ద్వారా భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని దేవస్థానం అందిస్తున్న ఉచిత ప్రసాదము, నిత్య అన్నప్రసాదమును భక్తి శ్రద్దలతో స్వీకరించారు.కొంగు ముడితో అమ్మవారి సన్నిధికి వచ్చిన నూతన జంటలకు అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం అందజేయడమైనది.ఆర్జిత సేవల కేంద్రం ను కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ పరిశీలించారు. వివిధ సేవలు గురించి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక ఉపయోగించి ఇంకా పెద్ద స్థాయిలో భక్తులకు సేవలందించే దిశగా సిబ్బంది నైపుణ్యం పెంచుకోవాలని కార్యనిర్వాహణాధికారి సూచించారు.

# 29 నుండి కృషి సంకల్ప్ అభియాన్ యాత్రలు

**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ )** మే 29 నుండి జూన్ 12 వరకు కృషి సంకల్ప అభియాన్ యాత్రలు దేశవ్యాప్తంగా 700 కి పైగా జిల్లాల్లో అభివృద్ధి చెందిన వ్యవసాయ శంకల్ప్ అభియాన్ నిర్వహించబడుతుంది కె.వి.కె సమన్వయకర్త డాక్టర్ కె. అచ్యుత రాజులి తెలిపారు. గురువారం నాడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ వర్చువల్ సమావేశంలో తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామాలకు వెళ్లి రైతులతో సంభాషించి, అభివృద్ధి చెందిన వ్యవసాయం మరియు రైతుల ప్రయోజనం కోసం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి అభివృద్ధి చేసిన కృషి సంకల్ప్ అభియాన్ దేశవ్యాప్తంగా నిర్వహించి బడుతుందని. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, మంత్రిత్వ శాఖ అధికారులు మరియు ఉద్యోగులు స్థానిక వ్యవసాయ కార్మికులతో బృందాలను ఏర్పాటు చేసి, ప్రతిరోజూ పలు గ్రామాలను సందర్శించి రైతులతో నేరుగా వారితో సంభాషించి వ్యవసాయం గురించి వారికి మరింత అవగాహన కల్పించి, వివిధ సలహాలు సూచనలు అందజేస్తారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ప్రయోగశాల నుండి భూమికి సాకారం చేసుకునేందుకు ఈ ప్రయత్నాలన్నీ, ఆధునిక మరియు ఆదర్శ వ్యవసాయంతో పాటు, ఈ సృజనాత్మక మరియు ప్రతిష్టాత్మక ప్రచారం వెనుక ఉద్దేశ్యం మన వ్యవసాయం అభివృద్ధి చెందాలి మరియు మన రైతులు దాని నుండి ప్రత్యక్ష ప్రయోజనం పొందాలన్నారు. ఈ కృషి సంకల్ప్ అభియాన్ యాత్రలను మే 29 నుండి జూన్ 12 వరక ఎన్టీఆర్ జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రం యొక్క అధికార పరిధిలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పాటుగా భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు అలాగే వ్యవసాయ మరియు అనుబంధ విభాగాల అధికారులు పాల్గొంటారని కావున రైతులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



# ఫ్రైడే... డ్రైడేతో మలేరియా డెంగ్యూ దూరం

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**







**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ డెంగ్యూ దినోత్సవం ఫ్రై డే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద డెంగీ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు.మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని కమిషనర్ అన్నారు. దోమల రకాలు, జీవిత చరిత్ర, వాటి నివారణకు తీసుకునే చర్యలు ,దోమల నివారణకు ఉపయోగించే యంత్ర సామాగ్రి ,డ్రోన్లు కటింగ్ మిషన్లు తదితర సామాగ్రి ప్రదర్శనను పరిశీలించారు. సమావేశంలో ప్రజలతో దోమల నివారణకు తీసుకునే చర్యలు, డ్రైడే ఫ్రైడే కార్యక్రమ ఆవశ్యకత, ధృడ సంకల్పంతో మలేరియా, డెంగ్యూ పారత్రోలతాం అని ప్రతిజ్ఞ, నినాదాలు చేయించారు.ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం దానిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అవ్వడం ద్వారా మలేరియా , డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనమందరం కంకణ బద్దులై ఉండాలని, అధికారులు, యంత్రాగం సమర్ధవంతంగా కార్యక్రమం అమలుచేసి ప్రజల్లో మార్పు తీసుకురావడం ద్వారా ఈ వ్యాధులు నుండి రక్షణ పోందవచ్చును అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. యం సుహాసిని, నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్య నాయక్, అధికారులు, సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఏ.ఎన్.ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షపు నీటి నిలవలు రోడ్ల పైన ఉండకుండా చర్యలు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**






**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షపు నీటి నిలువలు రోడ్లపై ఉండరాదని విజయ వాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్ లయోలా కాలేజ్ పినమినేని పోలిక లేని మున్సిపల్ స్టేడియం మొగల్రాజపురం ధర్నా చౌక్ గాంధీనగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్ల పైన ఎటు పరిస్థితిలో ఉండరాదని దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వర్షపు నీరును తొలగిస్తూ డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని అధికారులను ఆదేశించారు. డీసిల్టింగ్ ప్రక్రియను నిరంతరం జరుగుతూ ఉండాలని, అప్పుడే వర్షం పడినప్పుడు రోడ్లమీద నీటి నీళ్లలో ఉండవని అన్నారు. తదుపరి ధర్నా చౌక్ వద్దగల అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత త్రాగునీటి సరఫరా పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్లు పర్యటించే అక్కడున్న లోపాలను గుర్తించి వెంటనే సరి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె షమ్మీ, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పశుపోషకులకు తోడుగా కూటమి ప్రభుత్వం అండగా

***పశుపోషకుల శ్రమకు గౌరవం, వారి జీవనోపాధికి భరోసా ఇవ్వడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.***



**రెడ్డిగూడెం మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంలో, పశుపోషకుల భారం తగ్గించేందుకు 50% సబ్సిడీపై పశువుల దాణా సరఫరా చేసే కార్యక్రమం ప్రారంభించబడింది.ఈ కార్యక్రమంలో ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని, గ్రామీణ ఆర్థికవ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచే పశుపోషకుల పట్ల ప్రభుత్వం కట్టుబాటు వివరించారు."పశు పోషకుడు బలంగా ఉంటే– గ్రామ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రాష్ట్ర అభివృద్ధికి మూలాధారం పల్లె శక్తే" అని ఆయన స్పష్టం చేశారు.పశుసంవర్ధన అభివృద్ధికి, రైతు%-%పశుపోషకుల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వానిదే నిజమైన పరిపాలన మోడల్ అని ముప్పిడి నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పశు పోషకులకు పశువుల దాణ అందజేశారుఅభివృద్ధి, సంక్షేమం, అందరికీ ఆర్థిక న్యాయం – ఇదే తెలుగుదేశం ధ్యేయం.ఇది పశుపోషకులకు ఇచ్చిన మాటకు నిలబడే ప్రభుత్వ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పశు వుల హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణ శంకటంగా మారుతున్న రోడ్లపై నిర్లక్ష్యం గా వదిలివేస్తున్న ఇసుక

**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ )** రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలేస్తున్న ఇసుక అనేక ప్రమాదాలకు దారితీస్తోంది.వత్సవాయిలో జరిగిన విషాద ఘటనకు రోడ్డుపై ఉన్న ఇసుకే కారణం. దీనివల్ల ఒక ఇంటి దీపం ఆరిపోయింది. కడుపులో ఉన్న శిశువు బయట ప్రపంచాన్ని చూడకుండానే కన్ను మూసింది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు..?. రోడ్డుపై చిన్న ఇసుకే కదా.. అని అందరూ నిర్లక్ష్యంగా వదిలేస్తుంటారు. ఆ ఇసుకే అనేకమంది ప్రాణాలను హరిస్తోంది. సోషల్ మీడియా ప్రభావంతో ఎంతో విషయ పరిజ్ఞానాన్ని పంచుకుంటున్న తరుణంలో ఇలాంటి చిన్నపాటి నిర్లక్ష్యం పౌరుల ప్రాణాలను తీస్తున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సామాజిక మాధ్యమ కార్యకర్తలు ఎప్పటికప్పుడు వాటిని సామాజిక మాధ్యమాల ద్వారా ఎండ గడుతు ఉండాలి. అప్పుడే కొంతైనా మార్పు వస్తుంది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే రహదారులను ప్రజలు ఆక్రమిస్తున్నారు ఈ ఆక్రమణల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిపై రాజకీయ నాయకులు నోరు మెదపరు. పైగా ఆక్రమణలకు పాల్పడే వారిని పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారు. ఎవరు ఆక్రమించుకుంటే మాకెందుకు అనుకుంటున్నారు. అధికారులైతే కనీసం అటువైపు కూడా తొంగి చూడటం లేదు. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది.

# సంకష్టహర చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

**మంథని, మే 16 (వార్తప్రభ ):** సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

# ఈనెల 18న చత్రపతి శివాజీ మహారాజ్ డిజిటల్ నాటకం జయప్రదం చేయాలి

- హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు
- కాంస్య విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు



**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ)** పట్టణం లో ఈనెల 18వ తారీకు ఆదివారం నాడు చత్రపతి శివాజీ మహారాజ్ అద్భుత డిజిటల్ నాటకం పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్టు హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ నిర్మాణ కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, నోముల రఘు, అల్లి రవిచంద్ర, తూములూరు అశోక్ లతో కలిసి వెంగళరావు విలేకరులతో మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర పెద్దలందరికీ తెలుసునని అన్నారు. ఇప్పుడు ఉన్న తరానికి తెలియాలని ఉద్దేశంతోసంస్కార భారతి అఖిల భారత సంస్థ ఆధ్వర్యంలో అధునాతన టెక్నాలజీతో డిజిటల్ నాటకం సుమారు మూడు లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేసిన సురేష్ శివాజీ మహారాజ్ ప్రదర్శన ఉచితంగా ప్రదర్శింప చేస్తున్నట్లు వివరించారు. అత్యంత అద్భుతమైన సినీ సెట్టింగులతో డిజిటల్ చత్రపతి శివాజీ మహారాజ్ నాటకం సీతారామపురంలోని శ్రీ కొత్త వెంకటేశ్వర కళ్యాణమండపంలో ఈనెల 18 తారీకు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు హిందువు చైతన్య వేదిక జగ్గయ్యపేట శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. సుమారు 70 మంది కళాకారులు ప్రదర్శించే అద్భుతమైన నాటకాన్ని హిందూ కుటుంబీకులు అంతా వచ్చి తిలకించాలని కోరుతున్నట్లు తెలిపారు. హిందూ ధర్మ రక్షకులు శివాజీ మహారాజ్ జీవిత చరిత్రని నేటి తరాలకు సంకల్పనతో చత్రపతి శివాజీ మహారాజ్ అద్భుత నాటకాన్ని పట్టణంలో ఏర్పాటు చేసి ప్రదర్శిస్తున్నట్లు వివరించారు

# ఎస్ కె పి వి వి హిందూ హైస్కూలు కమిటీ ఏ ఓ డాక్టరు వి నారాయణరావు



**విజయవాడ పశ్చిమ, మే 16:(వార్తా ప్రభ ప్రతినిధి)**21వ శతాబ్దపు విద్యార్థులను తీర్చిదిద్దడానికి బోధనలో అధునాతన పద్ధతులు తీసుకురావడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగించాలని, అప్పుడే ఉపాధ్యాయులు విద్యార్థులకు పరిపూర్ణమైన జ్ఞానాన్ని అందించగలుగుతారని ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు అన్నారు. ఎస్ ఆర్ ఎస్ వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులకు పది రోజుల పాటు నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ నేటితర విద్యార్థులు సాంకేతికంగా ఎంతో ముందు ఉంటున్నారని, అంతే వేగంగా ఉపాధ్యాయులు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కోడింగ్ మరియు రోబోటిక్స్ అంశాలను తరగతి గదుల బోధనలో అన్వయించడం ద్వారా విద్యార్థులకు పాఠాలను మరింత ఆసక్తిగా బోధించవచ్చు అన్నారు. బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ఎస్ కే దుర్గ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లోని అంశాలను ప్రయోగాత్మకంగా వివరించినప్పుడే విద్యార్థులకు ఆ అంశాల పట్ల పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. విజ్ఞాన శాస్త్రాలు గణితం బోధించే ఉపాధ్యాయులు తప్పనిసరిగా సాంకేతికపరంగా ఎప్పటికప్పుడు తమ పుణ్యాలను పెంచుకోవాలన్నారు. బీఈడీ కళాశాల సెక్రటరీ మాజేటి సతీష్ కుమార్ మాట్లాడుతూ రోబోటిక్స్ ద్వారా బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావటం సాధ్యమవుతుందన్నారు. రీసోర్స్ పర్సన్ ప్రదీప్ కుమార్, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి, బీఈడీ కళాశాల అధ్యాపకులు పి స్వరూప, నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరికీ సర్టిఫికెట్లను అతిధులు అందజేశారు.

# తూనిక లు కొలతలపై కార్మికులు అవగాహన ఉండాలి




**జగ్గయ్యపేట మే 16 (వార్తప్రభ)** ప్రపంచ మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా సిమెంటు ఉత్పత్తి పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు తూనికలు, కొలతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని శుక్రవారం కేసీపీ సిమెంట్స్ సంస్థ, ఎన్టీఆర్ జిల్లా తూనికలు కొలతల శాఖ సహాయ నియాత్రకులు భాను ప్రసాద్ పేర్కొన్నారు.ఈ నెల 20 వ తేదీన జరిగే మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా ముందుగా జగ్గయ్యపేటలో శుక్రవారం కెసిపి సిమెంట్ కంపెనీలో కార్మికులకు, యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ సిమెంట్ కంపెనీలో ఫిల్లింగ్ చేస్తున్నా సిమెంట్ బస్తాలు,నికర బరువు కలిగి ఉండాలని, అలాగే అలాగే తయారుదారుని పేరు చిరునామా, నికర బరువు, తయారు చేయబడిన తేదీ, ధరలు, కస్టమర్ కేర్ నెంబర్ ఆ పాకెట్లు పై ఉండాలని లేని యెడల చట్టపరమైన కేసులను నమోదు చేస్తామని భాను ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసీపీ సిమెంట్ సంస్థ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# జకీయా ఖానం ముస్లింలకు నమ్మక ద్రోహం చేశారు

**- మున్సిపల్ వైస్ ఛైర్మన్ పఠాన్ హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్**




**జగ్గయ్యపేట మే 16 (వార్త్రప్రభ)**శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం బీజేపీలో చేరి ముస్లిం సమాజానికి నమ్మక ద్రోహం చేశారని జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ పఠాన్ హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్ మండిపడ్డారు. గురువారం జగ్గయ్యపేట పట్టణంలోని వైయస్ఆర్ సిపి నియోజకవర్గ కార్యాలయంలో వారు ముస్లిం నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైస్ ఛైర్మన్ పఠాన్ హాఫీజున్నిసా మాట్లాడుతూ భర్త చనిపోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న జకీయా ఖానంను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకొని రాజకీయ భవిష్యత్ ఇవ్వడం జరగిందన్నారు. ఆమెను ఉన్నత పదవిలో కూర్చోబెట్టి, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కే దక్కిందన్నారు. జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ముస్లింలను ఇప్పటివరకు కేవలం ఓటు బ్యాంకుగానే చూశారు తప్ప వారికీ చట్ట సభల్లో సముచిత స్థానం, ఉన్నత పదవులు ఇవ్వడం కానీ జరగలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించారని అదేవిధంగా ఆయన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లింలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముస్లింలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్ తదితర పదవుల్లో అవకాశం కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెచ్చి విషం చిమ్ముతున్న మతతత్వ పార్టీ బీజేపీలో చేరి ముస్లిం జాతికి తీరని ద్రోహం చేసిన జకీయా ఖానం ను ముస్లిం జాతి క్షమించదన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జగ్గయ్యపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు షేక్ మునిరా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో వీనుల విందు గా భక్తి సంకీర్తన



**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపైదుర్గమ్మ సన్నిధిలో వీనుల విందుగా భక్తి సంకీర్తన నిర్వహించారు.సనాతన ధర్మ ప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు గానూ సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం భక్తి సంకీర్తన ఏర్పాటు చేశారు. కవులూరు గ్రామానికి చెందిన శ్రీ సంతానవేణు గోపాల భజన మండలి సభ్యులు భక్తి శ్రద్దలతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి సంకీర్తన నిర్వహించారు.బి. హెచ్. సువర్ణ కుమారి ఆధ్వర్యంలో భక్త బృందం పలు భక్తి కీర్తనలు లయబద్దంగా ఆలపించారు.ప్రదర్శన అనంతరం కళా బృందానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి,ప్రసాదములు అందజేశారు.

## తిరంగా యాత్రలో పాల్గొన్న పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది





**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఐజీఎంఎస్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు శుక్రవారం రాత్రి జరిగిన తిరంగ యాత్రలో మేముసైతం అంటూ విజయవాడ పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొని తమ దేశభక్తి ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య , విజయవాడ పచ్చిమ తహశీల్దార్ ఎస్ కే ఇమ్తియాజ్ పాషా పచ్చినియోజవర్గం వి ఆర్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మే 27, 28, 29న కడపలో టిడిపి 'మహానాడు' వేడుక

**పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కు అభినందనల వెల్లువ**

**హైదరాబాద్, మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మే 27, 28, 29 వ తేదీలలో కడపలోజరిగే 'మహానాడు' వేడుకను విజయవంతంగా నిర్వహించుకోవడంపై శుక్రవారం హైదరాబాద్?లోని ఎన్టిఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. మహానాడుకు ఆహ్వానితులు, తీర్మానాలు, వసతి సౌకర్యాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించి నాయకుల నుంచి సలహాలను, సూచనలు స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ నుంచి 6 తీర్మానాలను కేంద్ర పార్టీ ఆమోదం కొరకు పంపాలని నిర్ణయించారు. పార్టీ పొలిట్బ్యూరో స్థాయి నుంచి గ్రామ పార్టీ కమిటీ వరకు 'మహానాడు' కు ఆహ్వానితులుగా సమాచారం పంపాలని నిర్ణయించారు. వసతి ఏర్పాట్లపై కూడా సమీక్ష చేశారు. క్రమశిక్షణతో ప్రతి ఒక్కరు మహానాడు వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని సమావేశం ద్వారా పార్టీ నాయకులను, శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో పొలిట్బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కు అభినందనల వెల్లువ**
పద్మభూషణ్ అవార్డు అందుకున్న పొలిట్బ్యూరో సభ్యులు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు అభినందనలు తెలుపుతూ సమావేశం తీర్మానం చేసింది.ఈ సమావేశంలో పొలిట్బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్గౌడ్, జాతీయపార్టీ ఉపాధ్యక్షులు చిలువేరు కాశీనాథ్, జాతీయపార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయపార్టీ అధికార ప్రతినిధి, టిటిడి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, పార్లమెంట్ అడ్హాక్ కమిటీ కన్వీనర్లు పిన్నమనేని సాయిబాబా, కందికంటి అశోక్ కుమార్గౌడ్, ఇల్లెందు రమేష్, కసిరెడ్డి శేఖర్రెడ్డి, కట్టా వెంకటేష్గౌడ్, రాష్ట్ర పార్టీ నాయకులు బండి పుల్లయ్య, నందమూరి సుహాసిని, అజ్మీరా రాజునాయక్, గడ్డి పద్మావతి,షేక్ ఆరిఫ్, జివిజి నాయుడు, నెల్లూరి దుర్గాప్రసాద్, ఎ.ఎస్. రావు, సూర్యదేవర లత, శ్రీపతి సతీష్కుమార్, పోలంపల్లి అశోక్, ఎం.కె. బోస్, వెలివెల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర జై కాపుసేన వర్కింగ్ ప్రెసిడెంట్ గా తిరుమలశెట్టి కొండలరావు నియామకం.





**మంగళగిరి:మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ రాష్ట్ర జై కాపుసేన వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంగళగిరి కి చెందిన తిరుమలశెట్టి కొండలరావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో జై కాపుసేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చినబాబు చేతుల మీదుగా కొండలరావు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జై కాపుసేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చినబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేద కాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాపులకు విద్య, వైద్యం ఉచితంగా అందించి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కాపు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం జరిగేలా కృషి చేయాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓబీసీ రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తన వంతు కృషి చేశారని, అయితే అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు శాతం కాపుల రిజర్వేషన్ ను తుంగలో తొక్కిందని విమర్శించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన కాపు సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులకు అయిదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కాపు కార్పోరేషన్ రుణాలను స్థానిక ఎమ్మెల్యేల చేతుల్లో పెట్టడం వల్ల వారు తన అనూయులకు ఇచ్చుకుంటున్నారే తప్ప పేద కాపులకు న్యాయం జరగడం లేదన్నారు. కాపు కార్పోరేషన్ కు డైరెక్టర్ లను కూడా నియమించి కాపు రుణాల మంజూరు వారి ద్వారా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను జై కాపుసేన తరపున కలిసి కాపు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఏపీ రాష్ట్ర జై కాపుసేన వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండలరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపుల హక్కులు, రిజర్వేషన్ల అమలు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జై కాపుసేన రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్న బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మెట వెంకన్న బాబు, చిట్టూరి రవీందర్, మేడేపల్లి కనక రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి మొహమాటం అనిల్ బాబు, లీగల్ సెల్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎడ్లపల్లి దానారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నదాసు శ్రీనివాసరావు, జిల్లా యువజన అధ్యక్షులు సోమరాజు సాంబశివరావు, గుంటూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వామన పల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్ళికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం

***వంద కేజీల బియ్యం అందించిన ఎన్డీఏ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్***



**విజయవాడ పశ్చిమ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజలకు ఆపత్కాలంలో నేనున్నానంటూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుంచి తనదైన శైలిలో నియోజవర్గ ప్రజల కోసం విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారు.బీజేపీ కార్యకర్త సయ్యద్ రజాక్ అలీ కుటుంబానికి శుక్రవారం ఎన్డీఏ కార్యాలయంలో వంద కేజీల బియ్యం అందించారు.రాజరాజేశ్వరి పేటకు చెందిన రజాక్ అలీ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నారు. తన కుమార్తెకు వివాహం నిశ్చయమైందని తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని సహాయం చేయాలని ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సయ్యద్ రజాక్ కు వంద కేజీల బియ్యం అందించి చేయూతనిచ్చారు.ఎమ్మెల్యే సుజనాకు రజాక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య, నాగోతి రామారావు, బొల్లేపల్లి కోటేశ్వరరావు, ఏలూరి సాయి శరత్, మహేష్, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళల ఆకృతులు ఉట్టిపడేలా లేపాక్షి ఆధునీకరణ

**● చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా ● ఆత్యాధునిక షోరూమ్ ల రూపకల్పనకు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ తో ఒప్పందం ● డిల్లీ, రాజమండ్రిలలో ఆధునీకరించనున్న షోరూమ్ ల డిజైన్లపై సంతృప్తి**



**విజయవాడ: మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హస్తకళల ఆకృతులు ఉట్టిపడేలా లేపాక్షి విక్రయ కేంద్రాలను ఆధునీకరించనున్నట్టు చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. సాంప్రదాయకతకు పెద్దపీట వేస్తూనే ఆధునిక షోరూమ్ లకు రూపకల్పన చేస్తున్నామని. ఈ క్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ తో ఒప్పందం చేసుకున్నామని వివరించారు. శుక్రవారం విజయవాడ లేపాక్షి కేంద్ర కార్యాలయంలో స్కూల్ ఆప్ ప్లానింగ్ ప్రతినిధులతో కలిసి వివిధ షోరూమ్ ల నూతన డిజైన్లను పరిశీలించారు. ప్రత్యేకించి దేశ రాజధాని డిల్లీలో ఏర్పాటు చేస్తున్న నూతన షోరూమ్ డిజైన్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, హస్తకళలు, చేనేత సౌరభాలు, తెలుగు దనం ఉట్టి పడేలా షోరూమ్ రూపుదిద్దుకోవాలన్నారు. మరోవైపు రాజమండ్రి ఎయిర్ పోర్టులో ఏర్పాటు చేయనున్న షోరూమ్ డిజైన్లను కూడా సిసోడియా పరిశీలించారు. తిరుపతి షోరూమ్ నిర్మాణంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు.

**ప్రతి షోరూమ్ లాభాల బాటలో పయనించాలి** సంస్థ పరంగా చూసినప్పుడు లేపాక్షి సంక్ధ లాభాలలో ఉన్నప్పటికీ, ప్రదర్శన శాలల వారిగా పరిశీలిస్తే కొన్ని చోట్ల నష్టాలు ఉన్నాయని సిసోడియా గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకించి షోరూమ్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. షోరూమ్ ల వారిగా లాభ నష్టాలను పరిశీలించిన సిసోడియా, నష్టాలలో ఉన్న షోరూమ్ ల పనితీరును లోతుగా పరిశీలించి సూచనలు చేసారు. ఉత్పత్తుల పరంగా మార్పు లేనప్పుడు అమ్మకాల పరంగా ఎందుకు వెనకడుగు పడుతుందని ప్రశ్నించారు. షోరూమ్ ల ఆధునీకరణ, సీజన్ లవారి విక్రయాలు, ఇతర సమస్యలను సిసోడియా దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని అన్ని షోరూమ్ లు తప్పని సరిగా లాభాల బాటలో పయనించవలసిందేనని హెచ్చరించారు. తాను వ్యక్తిగతంగా రాష్ట్రంలోని అన్ని షోరూమ్ లను సందర్శిస్తానన్నారు.



**షోరూమ్ ను సందర్శించి కళాకృతుల పరిశీలన**
తొలుత సిసోడియా లేపాక్షి కేంద్ర కార్యాలయం ఆవరణలో ఉన్న ప్రధాన ప్రదర్శన కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి విభిన్న కళాకృతులను పరిశీలించారు. సంస్థ ఎండి విశ్వ అయా కళాకృతులు దేశంలోని ఏ ప్రాంతంలో రూపుదిద్దుకున్నాయి, వాటిని రూపొందించిన కళాకారులు ఏవరు వంటి విషయాలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న హస్త కళాకృతులు అన్నింటినీ లేపాక్షి షోరూమ్ లలో అందుబాటులో ఉంచాలన్నారు. మార్కెటింగ్ కు అందమైన ప్యాకింగ్ అవసరమని ఆ విషయంలో రాజీ పడవద్దని సూచించారు. సమావేశంలో రాష్ట్ర స్థాయిలోని లేపాక్షి విక్రయ శాలల మేనేజర్లు, కేంద్ర కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు అవగాహన సదస్సు



**వత్సవాయి మే 16 (వార్త్రప్రభ)**మండలం లోనిభీమవరం గ్రామ సచివాలయం లో కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చిల్లకల్లు ప్రాజెక్ట్ సీడీపీఓ లక్ష్మీభార్గవి మాట్లాడుతూ కిషోర బాలికలకు 11 సంవత్సరాల నుండి 18 వరకు రక్తహీనత నివారణ కోసం ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు కూరగాయలు, ఫ్రూట్, పల్లి చిక్కిస్ మరియు ఏ ఎన్ ఎం లు ఇచ్చే ఐరన్ టాబ్లెట్లు తీసుకోవాలని మరియు నులి పురుగులు నివారణ మాత్రలు తీసుకోవాలి అని తెలిపారు. డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ బాలలకు హక్కులు ఉన్నాయని, అందరు కూడా చదుకోవాలనీ బాల్యవివాహాలు చేసుకోకూడదు అని, అది చట్టరీత్యా నేరం అని వివరించారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కారుపాటి యేసుబాబు, అంగన్ వాడి కార్యకర్తలు లక్ష్మీ, భారతి,రోసమ్మ, శాలి మునిషా, సైదమ్మ జి ఎం ఎస్ కే , ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం- తహశీల్దారు మురళి

**బాధిత కుటుంబాలకు నగదు నిత్యావసర సరుకులు పంపిణీ**



**చేజర్ల మే 16 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి ఎస్టీ కాలనీలో గురువారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగిందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. మండల తహశీల్దారు బి.మురళి శుక్రవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.ఎమ్మార్వో బి.మురళి మాట్లాడుతూ ప్రభుత్వం తరపున పూర్తి సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వారికి జరిగిన నష్టంపై నివేదిక రూపొందిస్తున్నామని చెప్పారు.ఇతర ప్రభుత్వ శాఖలతో ముఖ్యంగా హౌసింగ్ శాఖతో మాట్లాడి పక్కా గృహాలు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.తక్షణ సహాయంగా బాధిత కుటుంబాలకు రూ.5000 నగదు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సహాయ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యదేచ్చగా ఇసుక మాఫియా - అడ్డుకొని అధికారులు

**నియోజకవర్గ ఆర్టిఐ విభాగ అధ్యక్షులు మరియు మాజీ సొసైటీ అధ్యక్షులు వాసిరెడ్డి కృష్ణారావు**




**జగ్గయ్యపేట మే 16 (వార్త్రప్రభ)** నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నుందు నియోజకవర్గ ఆర్టిఐ విభాగ అధ్యక్షులు మరియు మాజీ సొసైటీ అధ్యక్షులు వాసిరెడ్డి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూవత్సవాయి మండలం ఇందుగుపల్లి గ్రామంలో అధికార పార్టీ వారి అండదండలతో విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తున్నారు.ఇసుక రవాణా వల్ల గ్రామంలో మంచినీటి అందించే బోర్లు నీటి మట్టం తగ్గటం వల్ల బోర్లు ఎండిపోయి 10 గ్రామాలకు నీటి ఎద్దడి ఏర్పడుతుందని.అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వారి గోస వినే నాథుడే లేడని అన్నారు.పలుమార్లు ఇసుక మాఫియా గురించి కలెక్టర్, ఆర్డిఓ కి తెలియజేసిన పేపర్ల స్టేట్మెంట్ లే తప్ప ఎప్పటిలాగే ఆగని ఈ మాఫియా ఎంపీ అండదండల తోటి విచ్చలవిడిగా ఈ ఇసుక రవాణా చేస్తున్నారు.ఈ ఇసుక రవాణా ఇలానే కొనసాగితే ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీరు సమస్య ఏర్పడే అవకాశం ఉన్నదని. దయచేసి ఇప్పటికైనా అధికారులు, పోలీసు వారు ఇసుక రవాణాన్ని ఆపండి అని విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, న్యాయవాది శివరాత్రి పృధ్వి రాజ్, ఎస్టీ సెల్ నాయకులు లాహెూరి బద్దు నాయక్ పాల్గొన్నారు.

# పిల్లల మర్రి ప్రకృతి రమణీయతతో తన్మయమైన ప్రపంచ సుందరీమణులు

**చారిత్రాత్మక పిల్లల మర్రి ప్రకృతి పర్యాటక కేంద్రాన్ని వీక్షించేందుకు వచ్చిన ప్రపంచ సుందరి పోటీదారులకు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్ పి.డి.జానకి**



**మహబూబ్ నగర్ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీలకు వివిధ దేశాల నుండి వచ్చిన సుందరీమణులు శుక్రవారం సాయంత్రం మహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. సుందరీమణులుకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్ పి.డి.జానకి లు ఘనంగా స్వాగతం పలికారు.16 వ శతాబ్దం కు చెందిన శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం సందర్శించారు.ఫోటో లు దిగారు.పురావస్తు ప్రదర్శన శాల ను సందర్శించారు. అక్కడ చారిత్రాత్మక శిల్పాలు, ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన పురాతన కళాఖండాలు, వాటి విశిష్టతలు, తెలుసుకున్నారు.మ్యూజియం వద్ద రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్.పి లతో ఫోటో లు దిగారు..అనంతరం పిల్లలమర్రి మహా వృక్షం సందర్శించారు. దాదాపు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఎన్నో మానులు కానీ మొదటి మాను ఎక్కడో ఇప్పటికీ తెలుసుకోలేక పోయిన 700 సంవత్సరాల వయస్సు కలిగిన మహా మర్రి వృక్ష ప్రకృతి అందాలను చూసి సుందరీమణులు తన్మయంతో మైమరచిపోయారు. అడుగడుగున తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు బోనాలు, లంబాడ నృత్యం, రంగు రంగుల రంగవల్లి, భారతీయ సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించిన సుందరీమణులు తన్మయంతో పులకించిపోయారు. తెలంగాణ బతుకమ్మ పాటలకు అందాల బొమ్మలు ఆడి పాడి ఆనందించారు. పిల్లల మర్రి చెట్టు చరిత్రను జిల్లా అటవీ శాఖ అధికారి సుందరీమణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ సుందరీమణుల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుండి విచ్చేసిన పోటీదారులకు స్వాగతం పలికారు. శతాబ్దాలుగా, లెక్కలేనన్ని మంది సాధువులు మరియు ఆధ్యాత్మిక నాయకులు ఈ వృక్షశాస్త్ర అద్భుతాన్ని సందర్శించారు. మీరందరూ మీ మీ దేశాలను గెలుపొందాలనే ఆశలు మరియు కలలను నిజం చేస్తూ, మీ సంబంధిత దేశాలను గర్వపడేలా చేసే ఆదర్శనీయమైన లక్ష్యంతో తెలంగాణలో ఉన్నారు. మీ రాక మమ్మల్ని చాలా సంతోషపరిచింది మరియు ఈ పట్టణ-ప్రాంతానికి ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున విచ్చేసిన సుందరీమణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఆహ్లాదకరమైన వాతావరణం మరియు ప్రేమగల ప్రజలు ఉన్న భూమి అని, తెలంగాణ సాంస్కృతిక విలువలు, జ్ఞానోదయం మరియు వినోదం కలిసి సాగుతాయనీ అన్నారు. ఈ ప్రకృతి ఒడిలో తిరిగినప్పుడు, మీ చుట్టూ ఉన్న విషయాల గురించి మీరు కొత్త ఆలోచనలను కనుగొన్నారని అనుకుంటున్నట్లు తెలిపారు. ఇది ఖచ్చితంగా ఆత్మను నింపే అనుభవం మరియు మీ ఆలోచనాత్మక మనస్సులకు మరియు స్పందించే యువ హృదయాలకు ఒక విందు అని చెప్పారు.పిల్లల మర్రి ని తెలంగాణ ప్రభుత్వం ఒక ఆధ్యాత్మిక సముదాయంగా అభివృద్ధి చేసిందనీ ఎందుకంటే చెట్టు మరియు ఆలయం ఆకట్టుకునే కలయికగా ఉన్నాయన్నారు. ఈ పవిత్రమైన మర్రి చెట్టు యొక్క వైభవం దాని అనేక ఊడలు, కొమ్మలు మరియు పచ్చదనంతో నిండిన విశాలమైన విస్తీర్ణంలో ఉంది. ఇది భారతదేశంలోనే పురాతనమైన జీవన మర్రి చెట్టనీ అన్నారు. పోటీదారులు తమ ప్రయత్నాలలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ప్రాంతాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని కోరారు. పర్యాటకం అనేది కేవలం పర్యాటకులకు మాత్రమే కాదని ఎంతో మందికి స్వయం ఉపాధి, ప్రాంత సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. స్తానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మర్రి అనేది కేవలం పాలమూరు జిల్లాకు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రం, భారత దేశానికి గర్వకారణమని అన్నారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆసియా ఖండం సుందరీమణులు పాలమూరు జిల్లాలోని పిల్లల మర్రి విశిష్టతలను వీక్షించేందుకు విచ్చేసినందుకు గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రపంచ సుందరీమణులు ఎన్నో తీపి జ్ఞాపకాలతో తిరిగి వెళతారని పేర్కొన్నారు. పిల్లల మర్రి మహావృక్షం 700 సంవత్సరాల క్రితం జన్మించిందని, మరో 700 సంవత్సరాలు జీవించి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, గద్వాల శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మాన్సూన్ కు అందరూ సిద్దంగా ఉండాలి: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

**హైదరాబాద్, మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పేర్కొన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మాన్సూన్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్ లతో కమీషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... మాన్సూన్ సీజన్ లో నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్ధవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీ-సిల్టింగ్ పనుల పురోగతి, వాటర్ లాగిన్ పాయింట్లు, వర్షాలతో సంభవించే సంక్షోభ పరిస్థితుల పరిష్కారం పై చర్చించి పలు సూచనలు చేశారు. జోన్ వారిగా సమస్యల పరిష్కారాల పై సమీక్షించారు. నగరంలోని ప్రధాన నాలాలు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ లను వేగవంతంగా పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. వాటర్ లాగిన్ పాయింట్ లకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ ను అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు.మొబైల్ రెస్పాన్స్ టీమ్ వాహనానికి జీహెచ్ఎంసీ లోగో తో సైనేజి బోర్డు పెట్టాలని, వారి ఫోన్ నెంబర్లను అన్ని పోలీస్ స్టేషన్ లో ( ఎస్ హెచ్ ఓ) ఇవ్వాలని తెలిపారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ శాఖ ల మధ్య సమన్వయం ఉండేలా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను మరింత బలోపేతం చేయాలన్నారు. ట్రాఫిక్ జాం లు, ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ ను ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మాన్సూన్ సమయంలో సమస్యలకు వేగంగా పరిష్కరించేలా ఆయా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయి లో పని చేయుచున్న డిప్యూటీ ఈ ఈ లు ఏ ఈ ఈ లు 24 గంటల పాటి అందుబాటులో ఉండాలని పోలీస్ కంట్రోల్ రూం వద్ద జి హెచ్ ఎం సి స్టాఫ్ షిఫ్ట్ సిస్టమ్ 24 గంటల పాటు పని చేసేందుకు సిద్ధం గా ఉండాలని ఆదేశించారు రానున్న వర్షాకాలంలో కలిసి కట్టుగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం తో ముందుకు పోవాలన్నారు. మేజర్ సమస్యగా ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్ పరిష్కారానికి పోలీస్ ఏసిపి, జోనల్ కమిషనర్ సంయుక్తంగా పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు మాన్సూన్ లో మిగతా శాఖలు భాగస్వామ్యులు గా ఉన్న శాఖ లా తో కాన్ఫరెన్స్ మీటింగ్ త్వరలో ఏర్పాటు చేస్తానని. కమీషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.వీధి లైట్ ల సమస్యల ను వేణు వెంటనే పరిష్కారం చేస్తున్నట్లు. ఇప్పటి వరకు వచ్చిన పిర్యాదు లలో 70 శాతం పరిష్కరించినట్లు తెలిపారు జడ్ సి , ఇంజనీరింగ్ నిర్వహణ శాఖ అధికారులు కూడా తరచూ పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలి సూచించారు . ప్రత్యేకంగా అడిషనల్ కమిషనర్. నియమించినట్లు తెలిపారు.ఈఈ ఎస్ ఎల్ అగ్రిమెంట్ ముగియడం తో మే 1 వ తేదీ నుండి జి హెచ్ ఎం సి నిర్వహిస్తున్నట్లు తెలిపాడు జోన్ వారిగా స్ట్రీట్ లైట్ సంబంధించింది సామాగ్రి కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ట్రాఫిక్ అడిషనల్ సి పి జోయల్ మాట్లాడు తూ రోడ్డు త్రవ్వకాలు చేసి విడిచి పెట్టకుండా వెంటనే తొంగించాలని తద్వారా వర్ష ల సందర్భంలో ట్రాఫిక్ ఇబ్బందులు గురవుతున్నది ఈ లాంటి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చెట్లు పడిపోవడం వలన కూడా ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్నాదాని ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతంలో ముందస్తుగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అదే విధంగా వర్ష ల సందర్భంగా వాహనాలు బ్రేక్ డౌన్ అయ్యే సందర్భంలో కూడా సమస్య ఎదురౌతుంది అందుకు జి హెచ్ ఎం సి పెద్ద క్రేన్ ఏర్పాటు చేయాలని కోరారు.విద్యుత్ సరఫరా నిలిచి పోయిన సందర్భం లో సిగ్నల్ వ్యవస్థ కూడా పని చేయక పోవడం కూడా ఇబ్బంది ఎదురౌతున్నాయి అక్కడ ఒక ట్రాఫిక్ పోలీస్ తో పాటుగా ముగ్గురిని పెట్టిన. పరిష్కారం కావడం లేనందున సిగ్నల్ కు బ్యాక్ ఆఫ్ బ్యాటరీ ఏర్పాటు చేయాలని వెదర్ అలెర్ట్ సకాలంలో సరియైన విధంగా అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి జోయల్.... , జోనల్ కమీషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, వెంకన్న, రవికిరణ్, అపూర్వ్ చౌహాన్, హేమంత్ సహదేవ్ రావు, సి.ఈ రత్నకార్, జోనల్ ఎస్ ఈ లు మహేశ్వర్ రెడ్డి, శంకర్ సిసిపి శ్రీనివాస్, ఈఈ లు, డిఈ లు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నేతలకు ఘనంగా సన్మానం



**అదిలాబాద్ మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇచ్చోడ,సిరికొండ,గుడిహత్నూర్, మూడు మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఇచ్చోడ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, తలమడుగు, తాంసి,భీంపూర్ మూడు మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం తలమడుగు లోనీ రుయ్యాడిలో,బోథ్, నేరడిగొండ,బజార్ హత్నూర్, సోనాల నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బోథ్ పట్టణ కేంద్రంలోని షాదీ ఖానాలో నిర్వహించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, పరిశీలకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ ముఖ్య అతిథిలుగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ, మండల,బ్లాక్,పట్టణ,జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు అతిథులు తెలిపారు.తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో అతిథులను శ్రీకాంత్ రెడ్డి,ఆయన సోదరులు ప్రశాంత్ రెడ్డి లు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి,పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి,బోత్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్,ఏఐసిసి సభ్యులు నరేష్ జాదవ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మాజీ టిటిడి బోర్డు మెంబర్ అనిల్,బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, తలమడగు మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి,బజార్ హత్నూర్ మాజీ జడ్పిటిసి నర్సయ్య,అధికార ప్రతినిధి పసుల చంటి,పట్టణ అధ్యక్షులు నగేష్ ,అన్ని మండలాల అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రాజశేఖర్ కు ఘన సన్మానం...

**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు**

**మంగళగిరి :మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ విద్య మరియు సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్(ఏపీఈడబ్ల్యూఐడీసీ) చైర్మన్ గా నియమితులైన ఎస్.రాజశేఖర్ ని టీడీపీ కేంద్ర కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలోని నాలెడ్జ్ సెంటర్, ప్రోగ్రామ్స్ కమిటీ, ఓటర్ వెరిఫికేషన్, తదితర విభాగాలకు చెందిన సిబ్బంది రాజశేఖర్ కి శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. సిబ్బంది ఏర్పాటు చేసిన కేకును రాజశేఖర్ గారు కట్ చేశారు. నాలెడ్జ్ సెంటర్ చైర్మన్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి గారు, మరియు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మానం కార్యక్రమంలో మాల్యాద్రి మాట్లాడుతూ....రాజశేఖర్ కష్టానికి పార్టీ సముచిత స్థానాన్ని ఇచ్చింది. తెలుగుదేశంపార్టీ బీసీల పార్టీ అని రాజశేఖర్ కి సముచిత పోస్టును ఇచ్చి మరోసారి నిరూపించింది. అసెంబ్లీ స్పీకర్ గా బీసీ సామాజికవర్గానికి చెందిన అయ్యన్నపాత్రుడిని, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ గా కొనకళ్ల నారాయణను, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ గా పీఎస్ మునిరత్నంను, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ గా వి.కృష్ణయ్యను నియమించి బీసీలకు పెద్దపీట వేసి, టీడీపీ బీసీల పక్షపాతి అని గతంలో నిరూపించుకుందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం చేర్చిన లక్షలాది దొంగ ఓట్లను రాజశేఖర్ తమ సిబ్బంది అత్యంత చాకచక్యంతో గుర్తించి, వాటిని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి దొంగ ఓట్లను నిరోధించింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు, కూటమి అభ్యర్థులకు మంచి మెజార్టీ వచ్చేందుకు రాజశేఖర్ చేసిన కృషికి దక్కిన ఫలితమే ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ పదవి. ఈ పదవిలోనూ రాజశేఖర్ బాగా రాణించాలని, విద్యారంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. అన్ని దానాల్లో విద్యాదానం అత్యంత గొప్పదని, విద్యారంగంలో కీలకమైన పదవిని పొందిన రాజశేఖర్ విద్యను వ్యాప్తి చేయడంలో తన వంతు పాత్ర పోషించాలని కాంక్షించారు.అనంతరం మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ...సమయంతో సంబంధం లేకుండా అర్ధరాత్రి కూడా పార్టీకోసం, ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కోసం రాజశేఖర్ చేసిన కృషి కొనియాడదగినదని, ఆదర్శనీయమని పేర్కొన్నారు. కష్టపడే వారికి పార్టీలో ఎప్పుడూ సముచిత గౌరవం దక్కుతుందని చెప్పడానికి రాజశేఖర్ ప్రత్యక్ష నిదర్శనమని తెలిపారు. ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రాజశేఖర్ మాట్లాడుతూ...గత ఐదేళ్లుగా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు చేసిన కఠోర శ్రమను గుర్తించి పార్టీ చైర్మన్ అవకాశం ఇచ్చిందన్నారు. సామాన్యుడినైనా నాకు చైర్మన్ పదవి దక్కడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వంలో ఉన్నా పార్టీకి, ప్రభుత్వానికి సమానంగా సేవలందిస్తానన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలందించి మంచి పేరు తెచ్చుకుంటానని రాజశేఖర్ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయ సిబ్బందికి రాజశేఖర్ స్వీట్లు పంచి తమ సంతోషాన్ని పంచుకున్నారు. పార్టీ కార్యాలయ సిబ్బంది మొత్తం రాజశేఖర్ కి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యాలయ మేనేజర్ పి.శ్రీకాంత్, ప్రోగ్రామ్స్ కమిటీ కోఆర్డినేటర్ నున్న రాంబాబు, నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# డొక్కా వారి ఇంట వివాహ సందడి.





**గుంటూరు,మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ మంత్రి వర్యులు శ్రీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ - శ్రీమతి ఎమిలీ దంపతుల ఏకైక పుత్రిక చి. ల. సౌ. దివ్య ....... సోదగిరి ఉదయ ప్రభాకరరావు - శ్రీమతి విజయ రాజకుమారి దంపతుల ప్రథమ పుత్రుడు చి. జయకర్ ల వివాహం శుక్రవారం రాత్రి గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ శ్రీ కన్వెన్షిక్ లో వైభవోపేతం గా జరిగింది.పలు రంగాల ప్రముఖులు, కర్ణాటక రాష్ట్ర మంత్రివర్యులు కె హెచ్ మునియప్ప, ఏపీఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**




**శేరిలింగంపల్లి, మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లింగంపల్లి జాతీయ డెంగ్యూ జాతి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని,ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏంటమాలజీ ఎస్సీ వెంకటమనికరణ్,ఎఈ తనూజ, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి,రవి,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఏంటమాలజీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చిల వద్ద ట్రాఫిక్ చాలాన్ల సమస్య నివారించాలి

**సీఎం ప్రజావాణిలో బిషప్స్, పాస్టర్స్ వినతి డీజీపీకి లేఖ రాసిన చిన్నారెడ్డి**



**హైదరాబాద్, మే 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోనిచర్చిల వద్ద ప్రతి ఆదివారం క్రిస్టియన్స్ ప్రార్థనలు చేసే సమయంలో వాహనాలు రోడ్డు ప్రక్కన పెడుతుంటే ట్రాఫిక్ పోలీస్ లు చాలాన్లు వేస్తున్నారని, ఈ సమస్యను నివారించాలని కోరుతూ బిషప్స్, పాస్టర్స్, క్రిస్టియన్ సంఘం ప్రతినిధులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై వెంటనే స్పందించిన చిన్నారెడ్డిడీజీపీకి లేఖ రాశారు. చర్చిల వద్ద చాలాన్ల సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు. క్రిస్టియన్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనే సాల్మన్ రాజ్ నేతృత్వంలో ప్రతినిధులు సీఎం ప్రజావాణికి వచ్చారు.

# అప్పుడే పుట్టిన మగ శిశువును చెత్త కుప్పలో పడేసి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు





**జవహర్ నగర్, మే, 16:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అవాంఛనీయ సంఘటన చోటు చేసుకుంది ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఈరోజే పుట్టిన ఒక శిశువు మృతదేహం చనిపోయి ఉన్నాడని ఏరియాలో ఉన్న పెట్రోలింగ్ కార్ కి స్థానికులు సమాచారం అందించగా అక్కడికి దగ్గర ఏరియాలో ఉన్న పెట్రోలింగ్ కార్ వెళ్లి విచారించగా అక్కడ ఈరోజే పుట్టినటువంటి ఒక మగ పిల్లవాడు మెడకు బొడ్డుతాడు చుట్టి ఉండి చనిపోయి ఉన్నాడు. వెంటనే అట్టి బాబుని 108 అంబులెన్స్ ని పిలిచి చూపించగా చనిపోయి నారు అని తెలిపినారు. వెంటనే అంబులెన్స్ లో అట్టి మగ శిశువును గాంధీ హాస్పిటల్ మార్చురీ కి తరలించడం జరిగింది. కావున ఇట్టి విషయంపై ఏరియాలో ఉన్న పెట్రోల్ కారు 1సిబ్బంది ద్వారా ఫిర్యాదు స్వీకరించిన జవహర్ నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పరిశుభ్రత తోనే డెంగ్యూను అరికట్టవచ్చు

**రంగారెడ్డి, మే, 16:(వార్తా ప్రభ)** జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే గారితో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు.

## 11 నుండి 18 సంవత్సరాలు బాలికలకు రక్త హీనత పై జాగ్రత్త లు



**పెనుగంచిప్రోలు,మే 16 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చిల్లకల్లు సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో సూపర్వైజర్ ఉషారాణి శుక్రవారం కిషోర్ వికాసం ప్రోగ్రాం పెనుగంచిప్రోలు సచివాలయం వన్ గ్రామపంచాయతీలో ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం 11 టు 18 సంవత్సరాల బాలికలకు వాళ్ళ రక్తహీనత గురించి వాళ్ళు రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది కార్యక్రమానికి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, మరియు సిడిపిఓ లక్ష్మీ భార్గవి,సూపర్వైజర్ ఉషారాణి, ఏఎన్ఎం,లు ఆశాలు,ఎంఎల్హెచ్పిలు అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమం మరియు పరామర్శల్లో ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,మే 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గుడిదిబ్బ గ్రామంలో ఈదా నాగేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక లో స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఆ తదుపరి కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామంలో హార్ట్ ఆపరేషన్ చేయించుకున్న బర్రె పార్థసారథి మరియు ఒడుగు వెంకటరాజు లను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. వివాహ వేడుక మరియు పరామర్శలలో ఎమ్మెల్యే కాగిత తో పాటు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మరియు బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు రక్తహీనత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి... సిడిపిఓ సముద్ర వేణి



**కృత్తివెన్ను,మే 16 (వార్తాప్రభ) :** రక్తహీనత ( ఎనీ మియా ) రాకుండా కిషోరి బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సి డి పి ఓ సముద్ర వేణి తెలియజేశారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని మల్లేశ్వరం పంచాయతీలో, కిషోరి బాలికల వేసవి శిక్షణ తరగతులలో భాగంగా జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సముద్ర వేణి మాట్లాడుతూ, రక్తహీనత అంటే శరీరంలో తగినంత ఎర్ర రక్త కణాలు లేకపోవడం లేదా ఎర్ర రక్త కణాలలో హిమోగ్లోబిన్ లోపించడన్ని రక్తహీనత అంటారని, రక్తహీనత వస్తే అలసట బలహీనత తలతిప్పుట, ఊపిరితిత్తుల సమస్యలు,చర్మం పాలి పోవటం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. ఇది ఎక్కువగా మంచి బలమైన ఆహారం తీసుకోకపోవడం వల్ల వస్తుంది అని, చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీలు మలేరియా లాంటి తీవ్ర జ్వరాలు కలిగిన వారిలో ఈ రక్తహీనత ఎక్కువగా కనిపిస్తుంది అన్నారు. పోషకాలు ఉన్న ఆహారం తీసుకొనడం వలన ఈ సమస్యను అధిగమించవచ్చని, ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని, ఆహారం తీసుకున్న ముందు తీసుకున్న తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. మనం తినే ఆహారంలో వేరుశనగ, చిక్కుళ్ళు రాగి జావా ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలనీ, ఐరన్ టాబ్లెట్లు వారానికి రెండుసార్లు వేసుకోవాలని, ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల టాబ్లెట్లు వేసుకోవడం వలన ఈ రక్తహీనత నుంచి మనల్ని మనం కాపాడుకోగలం అని సిడిపిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సముద్రవేణి తో పాటు, సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి, ఏ ఎన్ ఎం కె. రామలక్ష్మి, వి ఓ బి. భువనేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు,పి. నాగేంద్ర కుమారి, కే. సుజాత, పి. నాగమణి, సిహెచ్ వెంకటేశ్వరమ్మ, మరియు కిషోర్ బాలికలు పాల్గొన్నారు...

## జేసీ, కమిషనర్లకు బ్రాహ్మణ సంఘం కృతజ్ఞతలు



**కాకినాడ,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక శాంతినగర్ సమీపంలోని 8వ వార్డులో బ్రాహ్మణ కమ్యూనిటీహాలును పరిరక్షించాలని కోరుతూ ఈ నెల 12న కలెక్టరేట్ గ్రీవెన్సులో సంఘం తరపున ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఇచ్చిన సమాచారం మేరకు మున్సిపల్ ఏఈ రవి స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. త్వరలో ప్రొక్లెయిన్ ద్వారా ఈ స్థలాన్ని పరిశుభ్రం చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రహరీ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి ఆక్రమణలకు గురికాకుండా సంఘం ప్రతినిధుల కోరికమేర బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. గ్రీవెన్సులో ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించి జేసీ ఆదేశాలమేరకు నగరపాలక సంస్థ కమిషనర్ త్వరితగతిన చర్యలు తీసుకోవడం పట్ల బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణానికి అవసరమయ్యే నిధులు మంజూరు చేస్తారనే ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం తరపున వీవీఎన్ ప్రకాశరావు, టీవీఎస్ సాయిసుబ్బారావు, వల్లూరి రామ్మోహన రావు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి -కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి




**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** మినుములు క్వింటాకు రూ.7,000/-లకు ధర పడిపోవటం వలన రైతులు, కౌలు రైతులు తీవ్ర నష్టపోతున్నారని, దళారుల చేతుల్లో దోపిడీకి గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మినుము కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణ నిధి నుండి క్వింటాకు రూ. 9,000/-లు చొప్పున కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కామ్రేడ్ సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జరగవలసిన సార్వత్రిక సమ్మె కొన్ని కారణాలవల్ల జూలై 9వ తేదీకి వాయిదా పడిందన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సమావేశాలు, సమీకరణలు జరిపి, ప్రచారం చేస్తూ, యధావిధిగా ఈనెల 20వ తేదీన గ్రామ సచివాలయాల్లో రైతు, కౌలు రైతు, వ్యవసాయ, వృత్తి సంఘాల సమస్యలపై అర్జీలు ఇవ్వాలని కోరారు. ఆక్వా పరిస్థితి కూడా ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. ప్రతి మండలంలో శీతల గిడ్డంగుల ఏర్పాటు చేయాలని, గత కొన్ని సంవత్సరాల నుండి డ్రైనేజీలో పూడికలు తీయకపోవటం వలన రైతాంగం వివిధ దశల్లో పంట నష్టానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే బుడమేరు, చంద్రయ్య, అయినంపూడి అండర్ డ్రైన్, గుడ్లవల్లేరు డ్రైన్‌లతో పాటు జిల్లాలోని మేజర్, మైనర్ డ్రైన్ పూడికలు తీయించాలన్నారు. గుర్రపు డెక్క, సంబంధిత పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. రాబోయే సార్వా పంటకు వరి, ఇతర పంటలకు నాణ్యమైన విత్తనాలు 75% సబ్సిడీపై రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని గౌరిశెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు శొంటి ఉమామహేశ్వరరావు, బొమ్మన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవపేతముగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం..

● ఘనంగా శ్రీలక్ష్మీగణపతి హోమం

**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం సంకట హర చతుర్థి పర్వదినము సందర్భముగా ఆలయ ఆవరణలో వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం పూజా కార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ యొక్క హోమంలో 114మంది ఉభయాదాతలు పాల్గొని పూజలు నిర్వహించారు. దేవస్థానం తరుపున పూజలో పాల్గొనవారికీ ప్రసాదము, శేషవస్త్రం, జాకెట్టు, హోమం విబుదిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు), ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, వీరమాచనేని శైలజ, సుశీల, భక్తులు పాల్గొన్నారు.

**19వ తేది సోమవారం హుండీల లెక్కింపు.. :** ది. 19-05-2025 సోమవారం ఉదయం 11-00లకు స్వామి వారి కానుకల హుండీలు డిపార్టుమెంటు అధికారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు సమక్షంలో తెరచి లెక్కించబడును. కావున ఈ కార్యక్రమం నకు అందరు తప్పక విచ్చేసి ఈ యొక్క హుండీ లెక్కింపు కార్యక్రమములో పాల్గొనవలసినదిగా కార్యనిర్వాహ్నధికారి వై. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



**నేడు డిపార్టుమెంట్ ఇంజనీరింగ్ స్తపతి పరిశీలన.. :** ఈ రోజు అనగా ది 16-05-2025 ఉదయం 10-30లకు డిపార్టు మెంట్ ఇంజనీరింగ్ స్తపతి గారు ముఖమండపం మరియు ఆఫీస్ రూమ్ పరిశీలించు టకు వచ్చుచున్నారు. కావున ధర్మ కర్తలు అందరు విచ్చేసి మీ యొక్క సూచనలు, సలహాలు ఇవ్వవలిసినదిగా కార్యనిర్వాహ్నధికారి శ్రీనివాసరావు కోరుచున్నారు.

## వంశీ కి ఏ విధమైన హాని జరిగిన చంద్రబాబు,నారా లోకేష్ లే భాద్యత వహించాలి

● గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి.



**గన్నవరం, మే 16 (వార్తాప్రభ) :** గన్నవరం మాజీ ఎమ్ ఎల్ ఏ డా వల్లభనేని వంశీ మోహన్ పై పెట్టిన ప్రతి కేసు అక్రమమైనదనీ గన్నవరం నియోజకవర్గం ప్రజలు భావిస్తున్నారు, వంశీ కి ఏ విధమైన హాని జరిగిన పూర్తి భాద్యత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు,మంత్రి నారా లోకేష్ లదే భాద్యత అని గన్నవరం జడ్పీటీసీ కార్యాలయంలో వీడియో ప్రతినిధులకు గన్నవరం జడ్పీటీసి అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు.వంశీ నిపేద ప్రజల హృదయలలో నుండి ఎవరు తీసివేసి వేయలేరన్నారు. వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వందలాది మందిపై మహిళలతో సహా అక్రమ కేసులు పెట్టి నెలలు తరబడి జైలులో పెట్టాం అని కూటమి నాయకులు కొందరు శునకానందం పడతారేమో గాని నియోజకవర్గ ప్రజలు మాత్రం తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు.వంశీ కిఏ సంబంధం లేకపోయినా ఆయనపై చాలా అక్రమ కేసులు పెట్టారన్నారు. ఆయనను జైలు లో 100 రోజులు పైన ఉంచారనీ దారిదాపు అన్ని కేసులలో బెయిలు పొందారన్నారు. జైలులో వంశీ ఆనారోగ్యానికి గురి అయ్యారు అని తెలిసి ప్రజలు చాలా మంది అందోళనకు గురియ్యారు. వంశీ గత పదిహేను సంవత్సరాలనుండి నియోజకవర్గంలో పేద ప్రజల ఆపదలో ఆదుకునే ఆపద్బాంధువుడు అని భాదపడే ప్రజలే గాని ఏవరికి హాని తల పెట్టని మహా నాయకుడు వంశీ అని అన్నారు.రెండు సంవత్సరాల క్రితం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అక్రమంగా 71 వ ముద్దాయిగా చేర్చింది కూటమి ప్రభుత్వం.ఈ కేసులో ఎక్కువ మంది కి బేయిల్ వచ్చింది ఈ రోజు ఆ కేసులో బేయిల్ ఆర్డర్ చెపుతారని మీడియా ద్వారా ప్రజలు తెలుసుకొని ఆనంద పడ్డారు. కాని రెడ్డ్ బుక్ రాజ్యాంగం పథకం ప్రకారం వంశీ ని జైలు నుండి బయటకు వస్తారు అని రానియ్యకుండా ఉండటానికి మరో అక్రమ కేసు పీ టి వారెంట్ వచ్చినట్లు సమాచారమన్నారు.ఈ రోజు నూజివీడు కోర్టుకు 2019 లో కేసు అని ఏ ఆధారాలు లేకపోయినా ముద్దాయిగా ఇరికించరని మీడియ ద్వారా తెలిసిన తరువాత ప్రజలు వంశీ కి ప్రాణహాని తల పెట్టే విధంగా ఉందని అందోళనకు గురి అవుతున్నారని ఆమే అన్నారు.వంశీకి ఏ విధమైన హాని జరిగిన అది ముఖ్యమంత్రి,నారా చంద్ర బాబు నాయుడు,నారా లోకేష్ ల దే భాద్యత వహించవలిసి ఉందని జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి హెచ్చరించారు.

## ఆరోగ్య సమస్యలపై కిశోర బాలికలకు అవగాహన..





**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** కిశోరి వికాసం వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గుడివాడ రూరల్ అన్ని సచివాలయాలలో "కౌమారదశ -రక్తహీనత రాకుండా తీసుకునే జాగ్రత్తల గురించి సూపర్‌వైజర్ ఏడి నసీరున్నీసా మోటూరు గ్రామములో కిశోరి బాలికలకు శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా తయారవడం వల్ల ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గడంతో రక్తహీనత సమస్య వస్తుందని తెలిపారు. తీసుకునే ఆహారం సరైన పోషకవిలువలు ఉండకపోవడం వలన రక్తహీనత వస్తుందని, ప్రతి రోజు ఆహారంలో అన్ని రకాల పండ్లు తాజా కూరగాయలు మరియు ఆకుకూరలు తీసుకోవాలని అలాగే విటమిన్ సి అధికంగా ఉండే ఉసిరి, సిట్రన్ పండ్లు ఆరెంజో ఇలాంటి పండ్లు తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటూరు అంగన్‌వాడీ కార్యకర్తలు మృణాళిని, సువర్చల, రంగమ్మ, రాధిక, రోజా మణి తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రకు మద్దతుగా బెజవాడ బార్ అసోసియేషన్



**విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :** ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదులకు పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి సంఘీభావంగా విజయవాడలో బందర్ రోడ్డు నిర్వహించిన తిరంగా యాత్ర కు మద్దతు తెలుపుతూ ఆ యాత్రలో బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొనడం జరిగింది ఇందులో అధ్యక్ష కార్యదర్శులు ఏకే భాష కనిశెట్టి వెంకటరంగారావు ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ముప్పా జయప్రకాష్,కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉగ్రవాదులకి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

## స్కూటీ పై నుంచి పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**జి.కొండూరు,మే 16 (వార్తాప్రభ) :** స్కూటీ పైనుంచి కింద పడిన వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన పడిశాల రాము(45) జి.కొండూరు మండలంలోని కట్టుబడిపాలెం సమీపంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్( హెచ్పీసీఎల్) కంపెనీ లో కాంట్రాక్టు లేబరుగా పని చేస్తూ కుటుంబంతో కలిసి జి.కొండూరు లో నివాసం ఉంటున్నాడు.ఈ నెల 13వ తేదీన సాయంత్రం 3 గంటల సమయంలో మైలవరంలో శుభకార్యానికి వెళ్లేందుకు రాము తన స్కూటీపై జి.కొండూరు నుంచి బయలుదేరి గ్రామ శివారులోకి వెళ్లగానే స్కూటీ అదుపు తప్పడంతో కింద పడిపోయాడు.తీవ్ర గాయాలైన రాముని విజయవాడలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ రాము శుక్రవారం మృతి చెందాడు.మృతుడుకి భార్య, ఒక కూతురు ఉన్నారు. భార్య మేరీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు.

## సుఖదేవ్‌ను స్ఫూర్తి తీసుకుని పోరాడదాం - పలువురు వక్తలు



**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు సుఖదేవ్ థాపర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత, దేశంలోని అసమానతలకు, కార్పొరేట్ దోపిడికి, వ్యతిరేకంగా పోరాడాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో సాహితీ స్రవంతి అధ్యక్షులు లంకా సురేంద్ర ఆధ్వర్యంలో సుఖదేవ్ 118వ వర్ధంతిని నిర్వహించారు. సాహితీ స్రవంతి ఉపాధ్యక్షురాలు చోడవరపు రూప సుఖదేవుపై తన స్వీయ కవితను ఆలపించారు. డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం.వి.జి.ఆంజనేయులు సుఖదేవ్ జీవిత విశేషాలను వివరించారు. అనంతరం సాహితీస్రవంతి గౌరవాధ్యక్షులు అవిర్నేనివేంకటేశ్వరరావు రచించిన తన జీవితవిశేషాలను ఆవిష్కరించారు. తొలుత కాశ్మీరులోని పహల్గావ్ ఉగ్రవాద దాడి మృతులకు, పాకీస్థాన్, భారత ఘర్షణలో మరణించిన జవా నులకు సభ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు ఆర్.సి.పి..రెడ్డి, వై.కోటేశ్వరరావు, వి.కృష్ణకిషోర్, రజని, సురేష్, కొండా, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ బస్టాండును మెరక చేయాలి - సి.పి.యం.



**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** కొద్దిపాటి వర్షానికి కూడా చెరువులా మారి ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యంగా తయారవుతున్న గుడివాడ బస్టాండును బాగుచేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని సి.పి.యం గుడివాడ మండల కార్యదర్శి ఆర్.సి.పి.రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ వద్ద సి.పి.యం. ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ నందమూరి హరికృష్ణ రవాణా శాఖ మంత్రిగా వున్న సమయంలో గుడివాడ వచ్చి బస్టాండును ఆసియా లోనే రెండవ స్థానంలో వుండేలా సార్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారినా హామీ నెరవేరలేదని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం కృష్ణాజిల్లా ప్రధానకార్యదర్శి గౌరిశెట్టినాగేశ్వరరావు, సి.పి.యం.నేతలు రజని, కొండా, సురేంద్ర, ఎ.ఐటి.యు.సి.నాయకులు కొమ్ముల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్థాంతరంగా సమ్మెను వాయిదా వేయడం దారుణం

● శ్రామిక హక్కుల పోరాట సంఘం నాయకులు లక్ష్మణరావు



**గుడివాడ,మే 16 (వార్తాప్రభ) :** ఈ నెల 20వ తేదీన తలపెట్టిన దేశభక్తి సమ్మెను అర్థవంతరంగా రాత్రికి రాత్రే జూలై 9వ తేదీకి వాయిదా వేయడం దారుణమని శ్రామిక హక్కుల పోరాట సంఘం నాయకులు తమ్మిశెట్టి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆటోనగర్‌లో కార్మికులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా దేశవ్యాప్త సమ్మెపై విస్తృతంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు ప్రచారం చేశాయన్నారు. కోట్లాది మంది ఉద్యోగులు, కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనటానికి సిద్ధమయ్యారని, అటువంటి తరుణంలో అఖిలపక్ష కార్మిక నేతలు వాయిదా నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. కార్మిక హక్కుల మీద చేసేటువంటి దాడిని వెనక్కి తీసుకోవాలని చెప్పి ఒక మెతక వైఖరితో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం దారుణమన్నారు. యుద్ధ వాతావరణం అంటూనే కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ప్రవర్తిస్తున్నారనేది తమ అభిప్రాయమన్నారు. జాతీయ కార్మిక సంఘాలు కూడా కార్పొరేట్లకు అనుకూలమైనటువంటి మెతక వైఖరి అభిప్రాయాన్ని కలిగి ఉన్నారని స్పష్టమైందన్నారు. యుద్ధం పేరుతో కార్మికుల మధ్య మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని, కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమ్మె రూపంలో తన యొక్క నిరసనను తెలియజేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో జాతీయ కార్మిక నేతల వైఖరి ఉందన్నారు. కాబట్టి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఈనెల 20వ తేదీనే సమ్మెను కొనసాగించాలని శ్రామిక హక్కుల పోరాట సంఘం డిమాండ్ చేస్తున్నట్లు లక్ష్మణరావు తెలిపారు. ఈ సమావేశంలో ది గుడివాడ ఇండస్ట్రీయల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ మెరిట్ లో పాసయిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పిర్ల కృష్ణయ్య యాదవ్ ఆహ్వానించిన చైతన్య వేదిక అద్యక్షులు కంది వరుణ్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, గొల్ల మల్లిఖార్జున యాదవ్, జ్యోతిష్ యాదవ్
-విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :

# గడ్డమణుగులో అస్తవ్యస్తంగా నిత్యవసర సరుకులు పంపిణీ

● సరుకుల కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్న వినియోగదారులు ● రేషన్ బియ్యం పైనే ఆధారపడిన క్వారీ కార్మికులకు సకాలంలో అందని రేషన్ ● క్వారీ కార్మికులు 4 కిలోమీటర్లు వచ్చి రేషన్ తీసుకుంటున్న వైనం ● గడ్డమణుగు లో 16వ తేదీ మైదలైన రేషన్ పంపిణీ ● జి.కొండూరు లోనూ కొందరికి సకాలంలో అందని నిత్యవసర సరుకులు ● ప్రతినెల ఇలా...ఆలస్యంగా ఇస్తే ఎలా...? అని ప్రశ్నిస్తున్న వినియోగదారులు ● అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించా లంటున్న వినియోగదారులు


గడ్డమణుగు లో..


జి.కొండూరు లో..

**జి.కొండూరు,మే 16 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలో మొత్తం 38 రేషన్ షాపులు ఉన్నారు.ఈ రేషన్ దుకాణాల ద్వారా వినియోగదారులకు రేషన్ పంపిణీ చేసేందుకు 12 ఎం డి యు (MDU) వాహన డీలర్లు ఉన్నారు. వీరు ప్రతి నెల 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు వినియోగదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే వీరిలో కొంతమంది ఎం డి యు వాహన డీలర్లు వినియోగదారులకు సకాలంలో సరుకులు పంపిణీ చేస్తుండగా మరి కొంతమంది డీలర్లు చాలా ఆలస్యంగా పంపిణీ చేస్తున్నారు.ఇచ్చే రెండు సరుకులు కూడా సకాలం లో ఇవ్వకపోతే ఎలా? అని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.

**గడ్డమణుగులో అస్తవ్యస్తంగా సరుకులు పంపిణీ:** మండలంలోని గడ్డమణుగు గ్రామంలో నిత్యవసర సరుకులు బియ్యం,పంచదార సకాలం లో పంపిణీ జరగడం లేదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.దీనికి కారణం ఆ గ్రామంలో ని చౌక ధరల డిపో డీలర్ లేక ఎండియు వాహన డీలరా? అనేది అధికారులు తేల్చాల్సి ఉంది. చెవుటూరు గ్రామంలోని రెండు షాపులు,అలాగే గడ్డమణుగు గ్రామంలో ఉన్న ఒక రేషన్ షాపు నుంచి ఒకే ఎం డి యు (MDU) వాహన డీలరు వినియోగదారులకు రేషన్ సరఫరా చేయాలి. అయితే చెవుటూరు గ్రామంలో రేషన్ పంపిణీ ప్రక్రియను పూర్తి చేసిన వెంటనే గడ్డమణుగు గ్రామంలో పంపిణీ చేయాల్సి ఉండగా ఎందుకు ఆలస్యంగా పంపిణీ చేస్తున్నారనేదే ప్రశ్నార్ధకం. ఇప్పటికే గడ్డమణుగు గ్రామంలో ఆరేడుగురు ఎం డి యు (MDU) వాహన డీలరు మారారు. దీనిని బట్టి సమస్య ఇక్కడే ఎందుకు ఉత్పన్నమవుతుందో సంబంధిత అధికారులు నిగ్గు తేల్చాల్సి ఉంది.

**రేషన్ బియ్యం కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్న లోయ గ్రామ ప్రజలు:** ముఖ్యంగా మండలంలోని గడ్డమణుగు గ్రామ శివారు లోయ గ్రామంలో నివాసం ఉంటున్న క్వారీ కార్మికులు ప్రతి నెల రేషన్ బియ్యం కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.రేషన్ బియ్యం సకాలంలో అందకపోవడంతో బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం 50 నుంచి 60 రూపాయలు పెట్టి కొనుక్కునే పరిస్థితి వచ్చిందని ఇక్కడి కార్మికులు వాపోతున్నారు.లోయ గ్రామంలోని రెండు క్యాంపు లలో సుమారు 15 కుటుంబాల వారు రేషన్ కార్డు కలిగి ఉన్నారు.వీరంతా రేషన్ బియ్యం పైనే ఆధారపడి జీవిస్తున్నారు.వీరు ప్రతినెల లోయ గ్రామం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గడ్డమణుగు గ్రామం వచ్చి రేషన్ తీసుకుని వెళుతున్నారు.ఇంటికే వచ్చి రేషన్ సరుకులు ఇవ్వాల్సి ఉండగా ఎం డి యు వాహన డీలర్ ఏ ఒక్క ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయడం లేదని తెలిసింది.ఈ నెల అనగా మే నెల కూడా గడ్డమణుగులో 16వ తేదీన రేషన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు.అదేంటని ఎం డి యు వాహన డీలర్ ని ప్రశ్నించగా మాకు రేషన్ డీలర్ కు పడటం లేదనీ, ఈ గ్రామంలో రేషన్ పంపిణీ చేయనని అధికారులకు ముందే చెప్పానని సమాధానం ఇచ్చినట్లు వినియోగదారులు చెబుతున్నారు.ఇప్పుడు ఇస్తే ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తావని అడిగితే అయినంతవరకే అవుతాయని అంటున్నాడని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎక్కిరించిందన్న సామెత గా ఉంది ఎం డి యు (MDU) వాహన డీలర్ల పరిస్థితి.** వీరిలో కొంతమంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సకాలంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తుండగా మరి కొంతమంది అయితే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ వినియోగ దారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. పౌరసరఫరాల శాఖ నుంచి వినియోగదారులకు అందిస్తున్నది కేవలం బియ్యం, పంచదార మాత్రమే. ఇచ్చే ఈ రెండు సరుకులు కూడా సకాలంలో ఇవ్వకపోతే ఎలా? అని వినియోగ దారులు ప్రశ్నిస్తున్నారు.మరోవైపు మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ఒక రేషన్ షాపుకు సంబంధించిన 50 క్వింటాళ్ల బియ్యాన్ని గతంలో అధికారులు సీజ్ చేశారు.అయితే అప్పటి నుంచి ఆ 50 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రతి నెలా షార్ట్ చూపించడంతో వినియోగదారులలో కొంతమందికి బియ్యం అందడం లేదు. వివరాలలోకెళితే...........

**జి.కొండూరులో సకాలంలో అందని రేషన్:** మండల కేంద్రమైన జి.కొండూరులో కొంతమంది వినియోగదారులకు సకాలంలో రేషన్ సరుకులు అందడం లేదు.పాత బి ఎం సి స్టోన్ క్రషర్ సమీపంలోని గుట్ట ఏరియా ప్రాంతంలో నివాసముంటున్న వినియోగదారులకు 15వ తేదీ వచ్చినా రేషన్ అందడం లేదు.దీనికి కారణం గ్రామంలో ఒక రేషన్ షాపుకు సంబంధించిన 50 క్వింటాళ్ల బియ్యాన్ని గతంలో అధికారులు సీజ్ చేశారు.అయితే అప్పటి నుంచి ఆ 50 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రతి నెలా షార్ట్ చూపించడంతో వినియోగదారులలో కొంతమందికి బియ్యం అందడం లేదు.మండలంలోని కొన్ని గ్రామాలలో పంపిణీ చేయగా మిగిలిన బియ్యాన్ని ఎం డి యు వాహన డీలర్లు తీసుకువచ్చి జి.కొండూరులో వినియోగదారులకు పంపిణీ చేయాల్సి వస్తుంది.ప్రతి నెల 16,17 తేదీల్లో బియ్యం ఇస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల రేషన్ బియ్యం పైనే ఆధారపడి చాలా కుటుంబాల వారు ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గడ్డమణుగు గ్రామంలో సకాలంలో రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. అలాగే జి.కొండూరు గ్రామంలో 50 క్వింటాలు షార్ట్( హెూల్డ్ లో పెట్టిన) చూపిస్తున్న బియ్యాన్ని భర్తీ చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

**పిడిఎస్ డిటి వివరణ :** ఈ విషయంపై పిడిఎస్ డిటి ని వివరణ కోరగా 17వ తారీఖు వరకు రేషన్ ఇచ్చే సౌలభ్యం ప్రభుత్వం కల్పించిందని, గడ్డమణుగు గ్రామంలో 16,17 తారీకుల్లో రేషన్ పంపిణీ పూర్తవుతుందని ఆమె తెలిపారు.

# అవనిగడ్డలో 6వ అదనపు జిల్లా కోర్టు సేవలు ప్రారంభం.





**అవనిగడ్డ,మే 16 (వార్తాప్రభ) :** అవనిగడ్డలో ఆరవ అదనపు జిల్లా కోర్టు సేవలను కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి శుక్రవారం ప్రారంభించారు. అవనిగడ్డలోనూతనంగా ప్రారంభమైన ఆరవ అదన పు జిల్లా కోర్టుకు తొలి న్యాయమూర్తిగా పి.పాండు రంగ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత , సీనియర్ సివిల్ జడ్జి అరుణ, అవనిగడ్డ బార్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు సనకా రఘురామ్, రాయపూడి వేణుగోపాల్ రావు పలువురు కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు..**
మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి , 6వ అదనపు జిల్లా జడ్జి పి. పాండురంగ రెడ్డి , ప్రిన్సిపల్ సీనియ ర్ సివిల్ జడ్జి స్వర్ణలత, సీనియర్ సివిల్ జడ్జి అరుణ దర్శించుకున్నారు.స్వామివారి దర్శనానికి ఆలయా నికి వచ్చిన న్యాయమూర్తులకు ఆలయ అధికారు లు, అర్చకులు సాదర స్వాగతం పలికారు.తొలుత ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగ పుట్టలో పాలు పోశారు.అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకోగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని దర్శించుకున్న న్యాయమూర్తులకు ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ, అచ్యుత మధుసూదనరావు , అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని , తీర్థప్రసాదాలు , ఆశీస్సులు అందించారు.

# ఉద్యోగుల పదోన్నతి పై ఉత్తర్వులు జారీకి చర్యలు తీసుకోండి..

## –ఎన్జీజీఓ నేతలు కె.వి. శివరెడ్డి, ఎ. విద్యాసాగర్.



**విజయవాడ,మే 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వంలోని ఎక్సైజ్ ఉద్యోగులు మరియు వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సర్వీస్ మేటర్లు, ప్రమోషన్ల విషయంలో చర్యలు తీసుకోవాలని, గ్రామ, వార్డు సచివాలయాలలో వైద్య ఆరోగ్యశాఖ విభాగంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్–3 ఏఎన్ఎం లకు ఏఎన్ఎం లుగా పదోన్నతులు కల్పించడం జరిగిందని ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసేలా చర్యలు కూడా తీసుకోవాలని ఏపి ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వి. శివరెడ్డి, ఎ. విద్యాసాగర్. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలోని వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్ లో ముఖ్యంగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్లను ఉద్యోగుల సర్వీస్ మేటర్లు తదితర అంశాల మీద చర్యలు తీసుకోవాలని ఉద్యోగులందరికీ ప్రమోషన్ కల్పించే విధంగా ప్రమోషన్ ఛానల్ ను అందరికీ అందు బాటు అయ్యేవిధంగా నిర్వహించాలని కోరారు. ఉద్యోగుల ఉపాధ్యాయులు పిఆర్సి కమిషనర్ నియామకంపై, పెండింగ్ డిఎల్ మంజూరుపై ప్రభుత్వం చూస్తున్నారని ఎన్ జి జీవో నాయకులు మంత్రిగారు దృష్టికి తీసుకువచ్చారు. ఎన్టిఆర్ జిల్లాలోని గ్రామ వార్డు సచివాలయ లో సేవలంది స్తున్న ఎ ఎన్ ఏమ్ లకు పదోన్నతులు కల్పించాలని ఏపి ఎన్జీజీఓ సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యోగుల సమస్యల పై ఎన్ జి ఓ నేతలు విజయవాడ లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో కలిశారు గ్రేడ్–3 ఏఎన్ఎంల విషయంలో సీనియారిటీ జాబితాలు చాలాసార్లు మారినందున, ఉద ఏఎన్ఎంలు (ఎంపి హెచ్ఎ., ఎఫ్)పోస్టులకు పదోన్నతులు ఇవ్వడంలో ఆలస్యం కారణంగా తదుపరి ప్రమోషన్లు ఆలస్యం కావడమే కాకుండా జోనల్ సీనియారిటీలో కూడా వారు వెనుకబడి పోతున్న అంశాన్ని జిల్లా ఎన్.జి.జీ.వో నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాము అభ్యర్థించిన అంశాలకు సంబంధించి దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు 270 మంది వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఏఎన్ఎంలుగా జిల్లా వైద్య అధికారి పదోన్నతులను కల్పిస్తూ దస్త్రాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ వారి అనుమతి కొరకు పంపడం జరిగింద న్నారు. పదోన్నతులు పొంది ఉత్తర్వుల కొరకు ఏఎన్ఎంలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని పాలన పరంగా ఎటువంటి ఇబ్బందులు లేవని జాప్యం లేకుండా పదోన్నతి ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఏపి ఎన్జివో నేతలు కె.వి. శివరెడ్డి, ఎ. విద్యాసాగర్ తెలిపారు. ఎన్జివో నేతల విజ్ఞప్తిపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందిస్తూ కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపి.. డిపార్ట్మెంట్లోని ఉద్యోగుల, ఉపాధ్యాయుల కు సంబంధించిన వివిధ అంశాల మీద ప్రస్తుత పరిస్థితిపై ఎన్జీజీఓ నాయకులతో చర్చించారు. పిఆర్సి కమిటీ నియామకం, పెండింగ్ డి.ఏ.కై ఉద్యోగులు ప్రభుత్వ వైపు చూస్తున్నారని ఎన్జీవో నాయకులు మంత్రిగారు దృష్టికి తీసుకువ చ్చారు. ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో ఎంతో సానుకూలంగా ఉంటుందని మిగిలిన అంశాలను కూడా పరిష్కరిస్తుందని ఉద్యోగులు కూడా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు తీసుకువెళ్లాలని కోరారు. వైద్య వృత్తిలో ఏఎన్ఎంల సేవలు ఎంతో కీలకమైనవని ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు అత్యంత ప్రధాన్యత ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సద్యమైనంత త్వరలో ఏఎన్ఎంలుకు పదోన్నతి ఉత్తర్వులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటాన న్నారు. ఏఎన్ఎంలు మరింత సమర్థవంతంగా పారదర్శకమైన సేవలు అందించి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తేవాలని మంత్రి కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఏపిఎన్జివో నేతలు కె.వి. శివరెడ్డి, విద్యాసాగర్లతో పాటు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు వి.వి.ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్, గర అధ్యక్షుడు సి.వి.ఆర్. ప్రసాద్, తూర్పు కృష్ణ అధ్యక్షులు ఎ.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ వి. సీతారామ య్య, కంకిపాడు తాలూకా యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తంరాజు, వుయ్యూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# పశువుల బందీల దొడ్డెలు ఏర్పాటు చేయాలి



**విస్సన్నపేట,మే 16 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విచ్చలవిడిగా తిరిగే పశువులను నియంత్రించేందుకు బందీల దొడ్డిలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం నాయకులు దమ్మాలపాటి సాంబశివరావు ఎంపీడీవో చిన్న రాట్నాలకు వినతిపత్రం అందించారు. పక్క రాష్ట్రాల నుంచి కూడా తీసుకువచ్చి ఆవులను వదిలి వెళు తున్నారని ఎండ అనక వాననక రేయి అనకా పగలనకా ఆకలితో నకనకలాడుతూ రోడ్లపై విగత జీవులు వలె పడి ఉంటున్నాయని నేషనల్ హైవే కావడంతో భారీ వాహనాలు ఢీకొనడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటీవల ఒక యువ ఇంజనీరు మరణించడం జరిగిందని యజమానుల అడ్రస్ లేని ఆవులను గోశాలలకు తరలించాలని యజమానులు ఉంటే వారికి అప్పజెప్పాలని వారి పశువుల గొట్టాలలో సంరక్షించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి గోపాలకృష్ణ పాల్గొన్నారు

# దివ్యాంగులకు గుర్తింపు కార్డులు

● సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై అధికారులతో మంత్రి డోలా సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్ కి చర్యలు చేపట్టాలి. స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలి. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివరాలు ఉంటాయి. గుర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ పీఎంఆర్వై వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# వాటర్ బాడీస్ ఆక్రమణకు గురి కాకుండా చర్యలు చేపట్టాలి - రాహుల్ మీనా




**కాకినాడ, మే 16 (వార్తాప్రభ) :** జిల్లాలోని చెరువులు, కాలువలు, డ్రెయిన్లు, వాగులు తదితర వాటర్ బాడీస్ ఆక్రమణలకు, ధ్వంసానికి గురికాకుండా కాపాడాలని జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో వాటర్ బాడీస్ సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటైన జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ తొలి సమావేశం జాయింట్ కలెక్టరు అధ్యక్షతన జరిగింగి. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్రమణలు, దుర్వినియోగాల వల్ల జల వనరులు అంతరించి దుష్పరిణామాలకు దారితీయకుండా నివారించేందుకు రెవెన్యూ అధికారుల అధ్యక్షతన, మున్సిపల్, పంచాయితీ, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులు సభ్యులుగా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఈ వాచ్ డాగ్ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా రికార్డులలో నమోదైన చెరువులు,కుంటలు, వాగులు, కాలువలు, డ్రైన్లు తదితర వాటర్ బాడీస్ వివరాలను పరిశీలించి, వీటిలో ఇప్పటికే గురైన వ్యవస్థలను గుర్తించాలని,అలాగే ఇకపై ఆక్రమలు జరుగకుండా నిరోధించాలని జాయింట్ కలెక్టరు కమిటీ సభ్య శాఖల అధికారులను ఆదేశించారు.ఇరిగేషన్, పంచాయితీ, మున్సిపల్, కుడా యాజమాన్యంలో ఉన్న చెరువులకు కంచెలు ఏర్పాటు ద్వారా పరిరక్షించాలని సూచించారు. కాలువలు, చెరువుల గట్లను డంపింగ్ యార్డులుగా వాడకూడదన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లోని కాలువ గట్లపై కొబ్బరి బొండాలను, కూల్చిన భవన శిధిలాల డెబ్రిస్ ను డంప్ చేయడం వల్ల ప్రవాహాలు కుచించుకుపోతున్నాయని, కాలువలను ధ్వంసం చేస్తున్నా వారిపై కఠిన చర్యలు చేపట్లాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, పట్టణాలలోని జనావాసాల మురుగు నీరు కాలువలు, చెరువుల్లోనికి విడిపెట్టకుండా నిరోధించాలన్నారు. వాటర్ బాడీస్ ఆక్రమణలకు సంబందించిన కోర్టు వివాదాల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్,మండల స్థాయి వాచ్ డాగ్ కమిటీలను కూడా పునరుత్తేజపరచాలని వాటర్ బాడీల ఆక్రమణలకు గురైనపుడు ఈ కమిటీలు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ప్రతి నెలా నిర్వహిస్తామని, వచ్చే సమావేశానికి జిల్లాలోని వాటర్ బాడీల వివరాలు,వాటిలో జరిగిన ఆక్రమణలు, ఆక్రమణ విస్తీర్ణంలో ఉన్న పంటల సాగు, సివిల్ నిర్మాణాలు వివరాలు,కోర్టు వివాదాలు,ఇకపై ఆక్రమణలకు గురికాకుండా చేపట్టిన చర్యలపై సమగ్ర వివరాలతో హాజరు కావాలని జాయింటు కలెక్టరు సభ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, మున్సిపల్ పరిపాలన ఆర్డి ఆర్ నాగ నరసింహారావు, డిపిఓ వి.రవికుమార్, కాకినాడ,పెద్దాపురం ఆర్డిఓలు ఎస్. మల్లిబాబు, కె.శ్రీరమణి, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, కాలుష్య నియంత్రణ మండలి, కుడా, డ్రైనేజి, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఈ ఆలయం నేటికీ సైన్స్ చేధించని మిస్టరీ..

● షుగర్ వ్యాధి నయం చేసే చీమలు ● దేశ విదేశాల నుంచి భక్తుల క్యూ





(వార్తాప్రభ )
గత కొన్నేళ్లుగా ప్రజలను ఎక్కువగా ఇబ్బంది పెడుతున్న ఆరోగ్య సమస్యలలో డయాబెటిస్ ఒకటి . జీవనశైలి, ఆహారంలో మార్పులు ఈ వ్యాధికి ప్రధాన కారణాలు. ఇంకా ఈ వ్యాధి ఒకసారి వస్తే..
ఈ వ్యాధికి చికిత్స లేదు..నివారణ మార్గం అని తెలిసిందే. అయితే దేశంలోని ఈ ఆలయంలో దేవుడు చేసిన అద్భుతం ఏమిటంటే.. ఇక్కడ డయాబెటిస్ క్షణంలో మాయమవుతుంది. అవును. ఇది చాలా వింతగా అనిపించవచ్చు. ఈ మహామహిత్వ ఆలయం తమిళనాడులోని తంజావూరు నగరానికి 26 కి.మీ. దూరంలో ఉంది. ఈ అద్భుతమైన సంఘటన అమ్మాపెట్టి లేదా అమ్మపేట అనే మారుమూల గ్రామంలో ఉన్న వెన్ని కరుంబేశ్వర్ ఆలయం (తమిళనాడులోని కరుంబేశ్వర ఆలయం) లో ప్రతిరోజూ జరుగుతుంది. ఇక్కడికి వచ్చిన వేలాది మంది భక్తులు తమ మధుమేహం నుంచి స్వస్థత పొందారు. మరి ఈ ఆలయంలో మధుమేహం ఎలా నయమవుతుంది? ఈ గుడిలో చీమలు వైద్యం ద్వారా నయం చేయలేని వ్యాధులను ఎలా నయం చేస్తాయో తెలుసుకుందాం..

**ఆ అద్భుతాన్ని చూసి శాస్త్రవేత్తలే ఆశ్చర్యపోతున్నారు!**
భారతదేశంలో మధుమేహాన్ని నయం చేసే ఏకైక ఆలయం తమిళనాడులోని అమ్మపెట్టి లేదా అమ్మపేట గ్రామంలో ఉంది. ఈ ఆలయంలో 5000 సంవత్సరాల పురాతనమైన శివలింగం ఉంది. దీనిని శ్రీకృష్ణుడు స్వయంగా స్థాపించాడని నమ్ముతారు. అందుకే ఈ ఆలయంలో అంత శక్తి ఉందని ప్రజలు నమ్ముతారు. భారతదేశం నుంచి మాత్రమే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు ఇక్కడికి వచ్చి మధుమేహం నుంచి విముక్తి పొందారు. నయమయ్యారు. ఇక్కడ జరిగే అద్భుతం గురించి చాలా పరిశోధనలు జరిగాయి. శాస్త్రవేత్తలు స్వయంగా ఇక్కడ అద్భుతాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. వీరు పరీక్షలు నిర్వహించి కోలుకున్న భక్తుల గురించి సమాచారాన్ని సేకరించడం ద్వారా ఇది నిజమని నిరూపించారు.

**మధుమేహం ఎలా నయమవుతుంది?**
మధుమేహం నయం చేసుకోవడానికి ఇక్కడికి వచ్చే భక్తులు అర కిలో సుజీ రవ్వ, చక్కెరను సమాన పరిమాణంలో తీసుకొని.. ఈ రెండిటిని కలిపి తీసుకెళ్లాలి. ఆలయంలో పూజ చేసిన తర్వాత.. ఈ రవ్వ చెక్కర మిశ్రమాన్ని ఆలయం వెలుపల ఉంచాలి. అక్కడ.. చీమలు వచ్చి రవ్వను వేరు చేసి, చక్కెరను మాత్రమే తింటాయి. ఈ అద్భుతాన్ని చూడటానికి లక్షలాది మంది వస్తారు. ఇది కొంచెం వింతగా అనిపించినా.. మీరు నమ్మాల్సిందే. ఇలాంటి చీమలు చక్కెర తినడానికి వచ్చినప్పుడు.. ఆ ప్రసాదాన్ని సమర్పించిన వారి శరీరంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి. దీన్ని స్వయంగా పరీక్షించడానికి వైద్యులు వచ్చి.. చీమలు చక్కెరను తినడంతో చక్కెర ఉన్నవారి శరీరంలోని చక్కెర స్థాయిలు పడిపోయాయని చూసి ఆశ్చర్యపోయారు. అంతే కాదు ఈ అద్భుతం నిజంగా జరుగుతుందని .. షుగర్ తగ్గడం నిజమేనని వైద్యులు అంగీకరించారు. ఈ ఆలయంలోని చీమలను దేవుని చీమలు అని పిలుస్తారు. మొఘల్ రాజులు ఆలయాన్ని దాడి చేయడానికి వచ్చినప్పుడు ఈ చీమలు ఆలయాన్ని రక్షించాయని నమ్ముతారు.

**నోట్ :** ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188